ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:30 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శనివారం 26 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-

బిహార్‌లో మరో

## వేధింపుల ఘటన..

టూరిస్ట్ స్పాట్‌లో యువతికి చేదు అనుభవం



2 లో

వీడ్కోలు వేళ.. గంగమ్మ ఒడికి

## ఖైరతాబాద్ మహాగణపతి

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి

హుస్సేన్ సాగర్‌లో మధ్యాహ్నం

2 గంటలకు నిమజ్జనం అంచనా

భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య కొనసాగుతున్న యాత్ర

10 రోజుల్లో 25 లక్షల మందికి పైగా భక్తుల దర్శనం

ఈ ఏడాది 69 అడుగుల పంచముఖి గణపతిగా దర్శనం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనాల సందడి తారాస్థాయికి చేరింది. భక్తుల జైజైకారాలు, శోభాయాత్రల మధ్య ఖైరతాబాద్ మహాగణపతి హుస్సేన్‌సాగర్‌లో గంగమ్మ ఒడికి చేరాడు. భారీ విగ్రహం తరలివెళ్లే క్రమంలో చీ= మార్గ్ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఖైరతాబాద్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు మహాగణపతి శోభాయాత్రప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీగా తరలివచ్చిన భక్తులు గణపతి నామస్మరణతో పరిసరాలను మార్మోగించారు. నగరవ్యాప్తంగా కొనసాగుతున్న నిమజ్జనాల మధ్య ఖైరతాబాద్ బడా గణేశుడి వీడ్కోలు ఘట్టం వివరాలు 2లో..

# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం..

. అహ్మదాబాద్‌కు మంత్రి లోకేశ్



**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ పర్యటనకు వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్ పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. టొరెంట్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ మెహతా గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ ఛైర్మన్ కనుభాయ్ ఠక్కం వెల్‌స్పన్ గ్రూప్ సీఈవో నితిన్ జైన్‌తో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని వారిని కోరారు.క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్‌ను గమ్యస్థానంగా ఎంపిక చేసుకోవాలని టొరెంట్ గ్రూప్‌ను మంత్రి నారా లోకేశ్ ఆహ్వానించారు. అహ్మదాబాద్‌లో టొరెంట్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ మెహతా, డైరెక్టర్లు షాన్ మెహతా, జిగీష్ మెహతాలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియట్ల తయారీ సామర్థ్యాల విస్తరణకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు. పారిశ్రామిక, వాణిజ్య అవసరాల కోసం సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులతో పాటు పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ఏపీలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడం తమ లక్ష్యమని.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని సమీర్ మెహతా తెలిపారుఅనంతరం వెల్‌స్పన్ వరల్డ్ (ఇండియా) గ్రూప్ సీఈవో వివరాలు 2లో..

# యూపీఐ పేమెంట్స్‌పై ఛార్జీల మోత?



- వినియోగదారులకు భారం లేదన్న నిర్మలా సీతారామన్
- ఎండీఆర్ ఛార్జీలపై వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న నిర్మల
- ఈ ఛార్జీలు కేవలం వ్యాపారులకు మాత్రమే పరిమితమని స్పష్టీకరణ
- నిబంధనలపై అవగాహన లోపం వల్లే అపోహలు వ్యాపిస్తున్నాయని వ్యాఖ్య

**ఢిల్లీ:** యూపీఐ డిజిటల్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ఛార్జీలు విధించనున్నారనే ప్రచారంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత ఇచ్చారు. ఈ అంశంతో సాధారణ ఖాతాదారులు లేదా వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి జేబుపై ఎలాంటి అదనపు భారం పడదని తెలిపారు. రూ.2,000కు మించిన కొన్ని నిర్దిష్ట డిజిటల్ లావాదేవీలకు ఎండీఆర్ వర్తించినా, అది వినియోగదారులకు కాదని, వ్యాపారులకే పరిమితమని మంత్రి చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు వివరాలు 2లో..

దీన్‌దయాళ్ సిద్ధాంతాలే

# వికసిత్ భారత్‌కు మార్గదర్శకం



- దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మోదీ నివాళి
- వ్యక్తి ప్రగతి సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంతమని వెల్లడి
- అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే అంత్యోదయ లక్ష్యమని వ్యాఖ్య

**ఢిల్లీ:** స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తే బీజేపీకి, తమ ప్రభుత్వాల నిర్ణయాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తి ప్రగతి సమాజం నుంచి వేరుగా కాకుండా, సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంత సారమని చెప్పారు. ప్రకృతిని దెబ్బతీయకుండా సమాజం పురోగమించేలా అభివృద్ధి నమూనా ఉండాలని ఆయన ఆలోచనలు చెబుతాయని వివరించారు. దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారుఅభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరడమే అంత్యోదయ లక్ష్యమని మోదీ గుర్తుచేశారు. ఏకాత్మ మానవతావాదాన్ని వివరిస్తూ, వ్యక్తి ఎదుగుదలతో పాటు సమాజం, ప్రకృతి, దేశం మధ్య సమతుల్యత ఉండాలని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించారని ప్రధాని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వృద్ధే అభివృద్ధి కాదని, అందులో సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కూడా భాగస్వామ్యం కావాలని ఆయన భావించినట్లు తెలిపారు. పేదల సంక్షేమం, సమాజంలోని అట్టడుగు వర్గాల సాధికారత, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యమిస్తూ తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మోదీ వివరించారు. ఈ ఆలోచనల స్ఫూర్తితోనే సమగ్ర, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా 'వికసిత్ భారత్' నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

భారతీయులకు బిగ్ ఆఫర్..


## లాభం ఎంతో తెలుసా?

యూఎస్ వీసా ఉన్న భారతీయులకు అర్జెంటీనా టూరిస్ట్ వీసా అవసరం లేదు

భారత పౌరులకు ఐదేళ్ల వ్యాపార వీసాను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటన

విమాన సర్వీసుల ఒప్పందంపై చర్చలు.. రానున్న రోజుల్లో చౌకగా ప్రయాణం

భారత్, అర్జెంటీనా మధ్య 6.5 బిలియన్ డాలర్లకు చేరిన ద్వైపాక్షిక వాణిజ్యం




భారతీయుల కోసం అర్జెంటీనా కొత్త గేట్లు తెరిచింది. టూరిజం, బిజినెస్, పెట్టుబడుల విషయంలో భారతీయులను ఆకర్షించేలా అర్జెంటీనా పలు సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యంగా చెల్లుబాటయ్యే దీ వంటి నిర్దిష్ట అమెరికా వీసాలు ఉన్న భారతీయులు పర్యాటక ప్రయోజనాల కోసం అర్జెంటీనాలోకి అర్జెంటీనా టూరిస్ట్ వివరాలు 2లో..

విజేత అథ్లెట్లకు

# సీఎం భారీ నజరానా



చెన్నై: ఏషియన్ గేమ్స్ 202)లో సత్తా చాటిన తమిళనాడు అథ్లెట్లకు ఆ రాష్ట్ర ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. 4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో భారత్‌కు రజత పతకం అందించిన జట్టులో చోటు దక్కించుకున్న విద్య రామరాజ్ విశాల్‌కు చెరో రూ.50 లక్షలు ఇవ్వనున్నట్లు సీఎం సి. జోసెఫ్ విజయ్‌పకటించారు. భారత మిక్స్‌డ్ రిలే బృందంలో తమిళనాడుకు చెందిన ఇద్దరు అథ్లెట్లు రాణించడం రాష్ట్రానికి గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. వారి ప్రతిభను గుర్తిస్తూ ఈ నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు తమిళనాడు సీఎంఓ వెల్లడించింది.కు చెందిన 'ఎలైట్ స్పోర్ట్స్‌పర్సన్ స్కీమ్' ద్వారా వీరికి ఆర్థిక సహాయం అందనుంది. 4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో విద్య రామరాజ్, విశాల్‌తో పాటు మను, పూవమ్మ భారత జట్టుకు ప్రాతినిధ్యం వివరాలు 2లో..

# వరద ఉధృతిలో కొట్టుకుపోయిన ఎమ్మెల్యే



**శ్రీకాకుళం:** జిల్లాలో వరద పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు వెళ్లిన టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ సహా పలువురు అధికారులు ప్రమాదంలో చిక్కుకున్నారు. వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు కూడా ఇబ్బందుల్లో పడ్డారు. వరద(ఖీశ్రీశీసీ ) ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు బోటులో వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. పరిస్థితి అదుపు తప్పడంతో వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు ఎమ్మెల్యే కూన రవికుమార్, కలెక్టర్, ఎస్పీతో పాటు ఇతర అధికారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.ఇదిలా ఉండగా, భారీ వర్షాల కారణంగా శ్రీకాకుళం జిల్లాలోని నాగావళి, వంశధార నదుల్లో వరద ప్రవాహం పెరిగింది. వంశధారకు తొలి వరద హెచ్చరిక జారీ వివరాలు 2లో..

జ్ఞానేశ్ కుమార్‌పై క్రిమినల్

# విచారణ జరపాలి.. డిమాండ్

- దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించడంపై దర్యాప్తునకు అభ్యర్థన
- ఇతర కమిషనర్ల అసమ్మతిని పట్టించుకోలేదని పిటిషన్‌లో వెల్లడి
- ప్రజాప్రాతినిధ్య చట్టం కింద విచారణ జరపాలని డిమాండ్



**ఢిల్లీ:** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు చట్టవిరుద్ధమని ఆరోపిస్తూ అడ్వకేట్ శైలేంద్ర మణి త్రిపాఠి ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించాలని ఆయన కోరారు. పిటిషన్‌లోని ప్రధాన డిమాండ్ల ప్రకారం, ఇతర ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ వివరాలు 2లో..

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం 26 సెప్టెంబర్, 2026

www.trinetnews.com

## బిహార్‌లో మరో వేధింపుల ఘటన..

బిహార్:బిహార్‌లో అమ్మాయిలపై వరుస వేధింపుల ఘటనలు తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే జాముయి, సమస్తీపుర్‌లో మైనర్ బాలికలను ఆకతాయిలు వేధించగా.. తాజాగా బంకా జిల్లాలోనూ ఇలాంటి ఘటనే వెలుగుచూసింది. జిల్లాలోని ప్రముఖ టూరిస్టు స్పాట్ అయిన మందర్ హిల్ వద్ద ఓ అమ్మాయిపై ఆరుగురు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. బాధితురాలితో వారు అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఆమెను కొట్టారు. సెప్టెంబరు 3న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో పోలీసులు సుమోటోగా దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారుఇటీవల జాముయి జిల్లాలో స్నేహితులైన ఇద్దరు టీనేజర్లు.. కోచింగ్ సెంటర్‌కు వెళ్లి వస్తుండగా రోడ్డుపైనే దుండగులు అడ్డగించిన సంగతి తెలిసిందే. బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. గట్టిగా పట్టుకుని లాక్కెళ్లారు. అభ్యంతరకరంగా తాకారు. ఈ ఘటన మరువక ముందే.. సమస్తీపుర్ జిల్లాలోనూ ఓ టీనేజీ అమ్మాయి, అబ్బాయి కలిసి రోడ్డుపై నడుచుకుంటూ ఫొటోలు తీసుకుంటుండగా కొందరు ఆకతాయిలు అడ్డగించి అమానుషంగా ప్రవర్తించారు. ఇలా వరుస ఘటనలు బిహార్‌లో రాజకీయ దుమారం రేపాయి. రాష్ట్రంలో అమ్మాయిలకు రక్షణ లేకుండా పోతోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

### వీడ్కోలు వేళ.. గంగమ్మ ఒడికి
## ఖైరతాబాద్ మహాగణపతి

మొదటి పేజి తరువాయి

ప్రధాన ఆకర్షణగా మారింది.

హైదరాబాద్‌లో గణేశ్ జాతర.. ట్యాంక్‌బండ్ దద్దరిల్లింది!

హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనాల సందడి పీక్స్‌కు చేరింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో గణనాథులు హుస్సేన్‌సాగర్ వైపు తరలివస్తున్నారు. వీజీ మార్కెట్ పరిసరాల్లో వినాయక విగ్రహాలతో శోభాయాత్రలు జోరందుకున్నాయి. జే సౌండ్స్‌తో తరలివస్తున్న గణేశ్ విగ్రహాలు.. భక్తుల తీన్మార్ డ్యాన్స్‌లు.. జైజైకారాలతో నగరం మార్మోగుతోంది. ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భక్తుల కోలాహలం మధ్య నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. దే సమయంలో ట్యాంక్‌బండ్ వద్ద విధుల్లో ఉన్న పోలీసులు కూడా డ్యాన్స్ చేస్తూ సందడి చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. పోలీసుల స్టెప్పులకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.

## యూపీఐ పేమెంట్స్‌పై ఛార్జీల మోత?



మొదటి పేజి తరువాయి

స్పష్టతనిచ్చారుఎండీఆర్ అనేది కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్ను, సెస్ లేదా సర్‌చార్జ్ కాదని... ఆ మొత్తం ప్రభుత్వ ఖజానాకు వెళ్లదని స్పష్టం చేశారు. బ్యాంకులు, పేమెంట్ గేట్‌వేలు వంటి డిజిటల్ చెల్లింపు వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన ఖర్చుల కోసం ఈ రుసుము ఉంటుందని వివరించారు. ఎండీఆర్ నిబంధనలపై అవగాహన లోపం వల్లే అనవసర అపోహలు వ్యాపిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపుల్లో వ్యాపారులు ఇలాంటి రుసుములను భరిస్తున్నారని గుర్తుచేశారు. యూపీఐ చెల్లింపుల విషయంలోనూ ఈ చార్జీని కస్టమర్లపైకి నెట్టే అవకాశం ఉండదని మంత్రి తేల్చిచెప్పారు.డిజిటల్ చెల్లింపులను ఉపయోగించే ప్రజలకు సేవలు ఉచితంగానే, ఎప్పటిలాగే అంతరాయం లేకుండా అందుబాటులో ఉంటాయని తెలిపారు. తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళానికి గురికావొద్దని సూచించిన ఆమె, ఎండీఆర్ ద్వారా వసూలయ్యే సొమ్ము డిజిటల్ పేమెంట్ నెట్‌వర్క్ నిర్వహణలో భాగస్వామ్యమైన బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థల వ్యవస్థాపక వ్యయాలకే ఉపయోగపడుతుందని వివరించారు.

### విజేత అథ్లెట్లకు
## సీఎం భారీ నజరానా




మొదటి పేజి తరువాయి

వహించారు. భారత్ 3:14.46 టైమింగ్‌తో రేసును పూర్తి చేసి రజతాన్ని సొంతం చేసుకుంది. బహ్రెయిన్ 3:12.87తో గేమ్స్ రికార్డు నెలకొల్పి స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. ఈ ఈవెంట్‌లో భారత్‌కు ఇది వరుసగా మూడో ఆసియా క్రీడల పతకం.2018లో ఈ విభాగం తొలిసారి ఏషియన్ గేమ్స్‌లో ప్రవేశించగా భారత్ స్వర్ణం సాధించింది. 2022లో రజతం గెలిచిన భారత జట్టు.. తాజా పోటీల్లోనూ రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఇదిలా ఉండగా, ఏషియన్ గేమ్స్‌లో భారత మహిళల క్రికెట్ జట్టుకు స్వర్ణం అందించడంలో భాగమైన తమిళనాడు యువ క్రికెటర్ జి. కమలినికి కూడా సీఎం విజయ్ గతంలో రూ.75 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించారు.

### జ్ఞానేశ్ కుమార్‌పై క్రిమినల్
## విచారణ జరపాలి.. డిమాండ్

మొదటి పేజి తరువాయి

సింగ్ సంధు, వివేక్ జోషిల అంగీకారం లేకుండా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ జారీ చేసిన మార్గదర్శకాలు, ఆదేశాలు, సాఫ్ట్‌వేర్ మార్పులను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలి. ఓటరు నమోదుకు ఉపయోగించే ఫారం-6లో చేసిన మార్పులను రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. దాదాపు 30 రాష్ట్రాలు-కేంద్ర పాలిత ప్రాంతాల్లో సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారన్న ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) లేదా సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని పిటిషన్‌లో అభ్యర్థించారుసీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మనీశ్ గార్గ్, ఈసీ ఐటీ విభాగం అధిపతి సీమా ఖన్నా తదితరులపై ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 32 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. గత 10 నెలల్లో ఎన్నికల కమిషన్‌లోని ఇతర ఇద్దరు కమిషనర్లు దాదాపు 14 సందర్భాల్లో పలు కీలక నిర్ణయాలపై లిఖితపూర్వకంగా తమ అసమ్మతిని వ్యక్తం చేశారని వెలువడిన మీడియా కథనాలను పిటిషన్‌లో ఉటంకించారుఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో



అక్రమాలు జరిగాయని, అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా భారీ సంఖ్యలో ఓటర్లను తొలగించారని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు గతంలోనే ఆరోపించాయి. అయితే, కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలు సహజమేనని, తుది నిర్ణయాలు మాత్రం ఏకాభిప్రాయంతోనే తీసుకున్నామని ఎన్నికల కమిషన్ గతంలో వివరణ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పిటిషన్ దాఖలు దశలో ఉండగా, సుప్రీంకోర్టు దీనిపై ఇకా విచారణ చేపట్టాల్సి ఉంది.

## పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం..



మొదటి పేజి తరువాయి

నితిన్ జైన్‌తో మంత్రి సమావేశమయ్యారు. విశాఖపట్నంలో వెల్‌స్పన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. కాకినాడలో టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డీఐ పైపుల తయారీ, పైపు కోటింగ్ యూనిట్, గ్రీన్ అమోనియా తయారీ యూనిట్‌లను ఏర్పాటు చేసేందుకు వీలుగా వెల్‌స్పన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. గతేడాది దావోస్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన చర్చల్లో చేసిన ప్రతిపాదనల పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సందర్భంగా నితిన్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తమ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, కడపలో 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తోందన్నారు. కాకినాడ-శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్ (ఘ్రా+ఐజ), రిలయన్స్ కేజీ-డీ6 కోసం పైపుల సరఫరా చేస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారుఆ తర్వాత గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ ఛైర్మన్ కనుభాయ్ ఠక్కర్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. నెల్లూరులో పామాయిల్, సోయాబీన్ రిఫైనరీలను ఏర్పాటు చేయాలని కోరారు. గోకుల్ ఆగ్రోస్ తమ పెట్టుబడి గమ్యస్థానంగా ఏపీని విశ్వసించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఠక్కర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కృష్ణపట్నంలో రోజుకు 1400 టన్నుల సామర్థ్యం గల వంటనూనె రిఫైనరీ ప్లాంట్‌ను స్థాపించినట్లు చెప్పారు. ఇది 2024 నుంచి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించిందని తెలిపారు. ప్రస్తుతం కాండ్ల (గుజరాత్), కృష్ణపట్నం (ఏపీ), హల్దియా (పశ్చిమబెంగాల్), మంగుళూరు (కర్నాటక)లలో తమ ప్లాంట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. దక్షిణాది మార్కెట్లకు సేవలందించేందుకు తమ వద్ద విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.

## నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు..

విజయవాడ:విజయవాడఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని నవంబర్ 1న ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలో పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడిన ఆయన, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియకు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారరాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. సేకరణ ప్రక్రియ కోసం 24 వేల మంది సిబ్బందిని నియమించగా, కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్టు వెల్లడించారు. ఈసారి రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారుఎల్‌నినో ప్రభావం కారణంగా పంట దిగుబడులు, తద్వారా ధాన్యం సేకరణ అంచనాలు తగ్గినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా సకాలంలో కొనుగోలు చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రవాణా, గోనె సంచుల సరఫరా, మిల్లుల సామర్థ్యం, చెల్లింపుల ప్రక్రియ వంటి అంశాల్లో పౌరసరఫరాల శాఖతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ముందస్తు కార్యాచరణ అమలు చేయాలని చెప్పారు.

## గణేష్ వేడుకల్లో హనుమంతన్న సందడి



హైదరాబాద్: భాగ్యనగరంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం తరలివస్తుండగా.. సెక్రటేరియట్ పరిసరాల్లోనూ గణనాథుడి నిమజ్జన వేడుకలు సందడిగా సాగాయి. సెక్రటేరియట్ ముందు నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు(ఎ. ఝఅబఝిత్ష్ఘు =ఖశీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వేడుకల్లో ఉత్సాహంగా కనిపించారు. భక్తులు, నిర్వాహకులతో కలిసి నిమజ్జన కార్యక్రమంలో సందడి చేశారు.గణేష్ నిమజ్జనం(+ఖఅవంష్ట చీఱఝయయిఝఖఎ) సందర్భంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ట్యాంక్‌బండ్ వైపు వివిధ ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలు తరలివస్తుండటంతో శోభాయాత్రలు కొనసాగుతున్నాయి. నిమజ్జనోత్సవాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణలు, మళ్లింపులు అమల్లో ఉన్నాయి. ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నిమజ్జన కార్యక్రమాలతో హైదరాబాద్‌లో పండుగ సందడి తారస్థాయికి చేరింది.

### భారతీయులకు బిగ్ ఆఫర్..
## లాభం ఎంతో తెలుసా?

మొదటి పేజి తరువాయి

వీసా లేకుండానే గరిష్ఠంగా 90 రోజుల వరకు ప్రవేశించవచ్చు. ఈ నిబంధన 2025 ఆగస్టు 28 నుంచి అమల్లో ఉంది. ఇక భారతీయుల కోసం ఐదేళ్ల దీర్ఘకాలిక బిజినెస్ వీసాఉచితంగా అందుబాటులో ఉందని అర్జెంటీనా రాయబార కార్యాలయం పేర్కొంది. మరోవైపు రిమోట్‌గా పనిచేసే వారికి డిజిటల్ నొమాడ్ వీసా వంటి అవకాశాలు కూడా ఉన్నాయి. భారత్--అర్జెంటీనా మధ్య ప్రయాణాలు, వ్యాపారం, పెట్టుబడులకు మరింత ఊతమిచ్చేలా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. భారత్ ప్రస్తుతం అర్జెంటీనాకు కీలక వాణిజ్య భాగస్వాముల్లో ఒకటిగా ఎదిగింది. 2025లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 6.5 బిలియన్ డాలర్లకు పైగా నమోదైంది. ముఖ్యంగా ఇంధనం, ఆహార భద్రత వంటి కీలక రంగాల్లో రెండు దేశాల సహకారం వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. పర్యాటక రంగంకూడా భారత్-అర్జెంటీనా సంబంధాలనుమరింత దగ్గర చేసే అవకాశముందని అర్జెంటీనా రాయబారి పేర్కొన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య ప్రత్యక్ష సంబంధాలు పెరగడం ద్వారా వాణిజ్యం, పెట్టుబడులు, సాంస్కృతిక పరస్పర సంబంధాలకు మరింత ఊతం లభించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## వరద ఉధృతిలో కొట్టుకుపోయిన ఎమ్మెల్యే



మొదటి పేజి తరువాయి

కాగా.. లోతట్టు, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా యంత్రాంగం వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు నదులు, వాగులు దాటేందుకు ప్రయత్నించవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## బాలాపూర్ లడ్డూకు రికార్డు ధర



హైదరాబాద్: నగరంలోని బాలాపూర్‌లో గణేశుడి లడ్డూ వేలం పూర్తయింది. ఈసారి లడ్డూ రికార్డు ధర పలికింది. వనస్థలిపురంలోని సాహెబ్‌నగర్‌కు చెందిన సామ ప్రణీత్‌రెడ్డి సొంతమైంది. రూ.39లక్షలకు ఆయన దీన్ని సొంతం చేసుకున్నారు. వేలంలో పాల్గొనేందుకు 8 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా.. చివరికి ప్రణీత్‌రెడ్డిని లడ్డూ వరించింది. గతేడాది రూ.35 లక్షలు పలికింవినాయక ఉత్సవాల్లో బాలాపూర్‌కి ప్రత్యేక స్థానం ఉంది. స్వామివారికి సమర్పించే లడ్డూ ప్రసాదం ప్రత్యేక గుర్తింపు సాధించింది. నవరాత్రులు పూజలందుకునే స్వామివారి చేతిలోని 21 కిలోల లడ్డూను పొందడం ద్వారా శు భం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. అందుకే వేలంలో దక్కించుకునేందుకు పోటీ పడుతుంటారురూ.450 నుంచి నుంచి రూ.39 లక్షల వరకుబాలాపూర్ వినాయకుడికి 45 ఏళ్ల ఘన చరిత ఉంది. లంబోదరుడిపై భక్తులకు ఉన్న విశ్వాసాన్ని ఇనుమడింపజేయాలన్న ఆలోచనతో మొట్టమొదటిసారిగా బాలాపూర్ ఉత్సవ సమితి 1994లో లడ్డూ వేలం నిర్వహించింది. మొదటిసారిగా లడ్డూ ప్రసాదాన్ని రూ.450కు కైవసం చేసుకున్న రైతు కొలను మోహన్‌రెడ్డి.. దాన్ని కుటుంబ సభ్యులు, బంధువులకు పంచి.. మిగతాది పొలాల్లో చల్లారు. భగవంతుడు సుఖసంతోషాలను అందించారనే నమ్మకంతో మరుసటి ఏడాదితో పాటు 1998, 2004, 2008లలోనూ ఆయన పోటీ పడి దక్కించుకున్నారు. లడ్డూ వేలంలో పాల్గొనేందుకు 15 ఏళ్ల పాటు స్థానికులకే అవకాశం కల్పించిన ఉత్సవ సమితి.. ఆ తర్వాత బయట వ్యక్తులనూ అనుమతించింది. అలా 2009లో సరిత అనే మహిళ రూ.5.10 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఇప్పటివరకు 31 సార్లు వేలం వేయగా.. 2020లో కరోనా నేపథ్యంలో వేలం వేయకుండా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందజేశారు. 2024లో కొలను శంకర్‌రెడ్డి రూ.30.01లక్షలకు, గతేడాది లింగాల దశరథ్‌గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకున్నారు.

## కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ కార్యక్రమంలో దీపక్ జాన్ అన్న ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు హాజరు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
మాణికేశ్వరి నగర్‌లోని కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ అన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ కార్యదర్శి బోధాస్ నర్సింహ, వెంకటేష్, సుదర్శన్, గోవింద్, నరేష్, శివరాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.
కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 2026లో జరగనున్న 36వ జూనియర్ జాతీయ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు తెలంగాణ జట్టు సెప్టెంబరు 26, 2026న దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో నాసిక్‌కు బయలుదేరనుంది.



రైలు: దేవగిరి ఎక్స్‌ప్రెస్‌బోర్డింగ్ స్టేషన్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

రిపోర్టింగ్ సమయం: ఉదయం 11:45 గంటలకు తప్పనిసరిగా క్రీడాకారులందరూ నిర్ణీత సమయానికి రిపోర్ట్ చేయాలి. రైలు బయలుదేరడానికి ముందు హాజరు నమోదు, బోర్డింగ్ ప్రక్రియలను పూర్తి చేయాల్సి ఉన్నందున ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించరు.
బెడ్డింగ్: వసతి ప్రదేశంలో ప్రాథమిక బెడ్డింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. అవసరమైతే క్రీడాకారులు తమ సొంత బెడ్డింగ్‌ను తీసుకురావచ్చు.
క్రీడాకారులందరూ మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తప్పనిసరిగా తీసుకురావాలి.
క్రీడాకారులు పూర్తి స్పోర్ట్స్ కిట్, వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన వస్తువులు, అవసరమైన గుర్తింపు పత్రాలను వెంట తీసుకురావాలి.
ప్రతి ఒక్కరూ అవసరమైన ఏర్పాట్లు చేసుకొని సమయపాలన పాటించాలని కోరుతున్నాము.
-- ప్రదీప్ రెడ్డిజట్టు కోచ్

## సాహితి ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఈడీ సమన్లు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
సాహితి ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఈడీ సమన్లు జారీ చేసింది.
ఈనెల 27వ తేదీన హాజరు కావాలంటూ ఈడీ ఆదేశించింది. సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌పై మనీలాండరింగ్ కేసు నమోదైన నేపథ్యంలో ఈ కేసు దర్యాప్తులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఈడీ సమన్లు జారీ చేసింది.
ఎమ్మెల్యే బ్యాంక్ ఖాతాల ద్వారా సాహితి ఇన్‌ఫ్రా నుంచి రూ. 2.1 కోట్లు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయలేదంటూ కొనుగోలుదారుల ఫిర్యాదులు చేశారు. దీనిపై తెలంగాణ పోలీసులు ఎఫ్‌ఐఆర్‌ల నమోదు చేశారు. దాని ఆధారంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. సాహితి ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో రూ. 842 కోట్ల మోసం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో కొనుగోలుదారుల నుంచి భారీగా నిధుల సేకరించింది. నిధులను సొంత, కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు 56 బ్యాంక్ ఖాతాలను ఈడీ ఫ్రీజ్ చేసింది. గతంలో రూ. 161 కోట్ల విలువైన ఆస్తులు కూడా అటాచ్ చేసింది. సంస్థ ఎండీ లక్ష్మీనారాయణను 2024 లో అరెస్ట్ చేశారు.

## ఆరు దేశాల రాయబారుల నుంచి ఆధారపత్రాలు స్వీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
ఫిన్లాండ్, వియత్నాం, మెక్సికో, ఎస్టోనియా, యూరోపియన్ యూనియన్, బెల్జియం దేశాలకు చెందిన రాయబారులు తమ నియామక ఆధారపత్రాలను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించారు. రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి వారి ఆధారపత్రాలను స్వీకరించారు.
ఆధారపత్రాలు సమర్పించిన రాయబారులు:
1. మిక్కో కివికోస్కి --- ఫిన్లాండ్ రాయబారి
2. త్రిన్హ్ మిన్ మాన్ --- సోషలిస్ట్ రిపబ్లిక్ ఆఫ్ వియత్నాం రాయబారి
3. పెడ్రో బ్లాంకో పెరెజ్ --- మెక్సికో రాయబారి
4. క్రిస్టి కరెల్సోన్ --- రిపబ్లిక్ ఆఫ్ ఎస్టోనియా రాయబారి
5. జీన్-ఎరిక్ పాకెట్ --- యూరోపియన్ యూనియన్ రాయబారి
6. సోఫీ కార్ల్‌షాసెన్ --- బెల్జియం రాజ్య రాయబారి

ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో అధికారికంగా జరిగింది.

## విశాఖ డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి
## ఎస్టీటీ టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనాతో మంత్రి లోకేష్ భేటీ

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
అహ్మదాబాద్ (గుజరాత్): డేటా సెంటర్లు (STT GDC), కమ్యూనికేషన్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీలో పేరుపొందిన ఎస్టీటీ టెలిమీడియా (ఎస్టీటీ టెలీమీడియా, సింగపూర్ ) సంస్థ వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనా (స్ట్రాటజీ అండ్ సస్టైనబిలిటీ), చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (గ్లోబల్ డేటాసెంటర్స్, ఇండియా) లలిత్ టి.కన్నాలతో రాష్ట్ర విద్య, ఐటీ , ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, డేటా సెంటర్ హబ్ గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. ఇప్పటికే గూగుల్ పనులు ప్రారంభించగా, రిలయన్స్ వంటి సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటుకు ముందుకు వచ్చాయని చెప్పారు. ఎస్టీటీ టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనా మాట్లాడుతూ, తమ సంస్థ ఇప్పటికే 10 ప్రధాన నగరాల్లో 400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లను నిర్వహిస్తోందని చెప్పారు. తమకు మైక్రోసాఫ్ట్, సిస్కో వంటి వెయ్యికి పైగా కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు.

## చిన్నారి హర్షితకు స్కూటీ అందజేత
## నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25: హాలియా:

శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా లక్కీ కూపన్‌లో గెలుపొందిన చిన్నారి హర్షితకు స్కూటీని కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు.
శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా లక్కీ కూపన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చిన్నారి హర్షిత విజేతగా నిలవడంతో ఆమెకు స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు హర్షితను అభినందించారు.
కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ కమిటీ సభ్యులు బచ్చు సతీష్, పొట్టుముత్తు వెంకటేష్ గుప్తా, పోలిశెట్టి మహేష్, నోముల మహేష్, కర్నాటి గురునాథం, ఉప్పల శ్రీనివాస్, పగిడిమర్రి వెంకటేష్, నోముల నరేష్, పొట్టుముత్తు మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో సీఎస్ఆర్ సహకారానికి పరిశ్రమలతో ఐకార్ భాగస్వామ్యాలను సులభతరం చేసిన అగ్రిఇన్నోవేట్ ఇండియా



ఈ కార్యక్రమంలో ఐకార్ డైరెక్టర్ జనరల్, అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ ఎం.ఎల్. జాట్, ఐకార్ కార్యదర్శి, అగ్రిఇన్నోవేట్ వైస్ చైర్మన్ జ్ఞానేంద్ర త్రిపాఠి, ఐకార్ ఆర్థిక సలహాదారు సందీప్ సర్కార్, అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ సీఈఓ డాక్టర్ ప్రవీణ్ మాలిక్, సంస్థ బోర్డు సభ్యులు, అగ్రిఇన్నోవేట్ బృందం, ఐకార్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యాల ద్వారా సుస్థిర

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 25:**
అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ 15వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం), 71వ బోర్డు సమావేశం సెప్టెంబరు 24న న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్), మూడు పారిశ్రామిక సంస్థల మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరాయి. పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, వెంకటేశ్వర హ్యాచరీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎవరెస్ట్ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలతో ఐకార్ కుదుర్చుకున్న ఈ అవగాహన ఒప్పందాలకు అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ సహకారం అందించింది.
వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రజలకు ప్రయోజనం కలిగించే కార్యక్రమాల అమలుకు పారిశ్రామిక సంస్థల కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్)నిధులనువినియోగించుకోవడం ఈ భాగస్వామ్యాల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.
వ్యవసాయ--ఆహార వ్యవస్థలు, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయం, సహజ వనరుల నిర్వహణ, జీవనోపాధుల మెరుగుదల, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, మహిళలు--యువత సాధికారతవంటిప్రాధాన్యరంగాల్లో కార్యక్రమాలు చేపట్టనున్నారు. వ్యవసాయస్టార్టప్‌లు,ఇంక్యుబేషన్ ,గ్రామీణపారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, డిజిటల్ ఆవిష్కరణలు, సామర్థ్య వికాసం, పోషకాహార ఆధారిత వ్యవసాయం, బయోఫోర్టిఫికేషన్, ఆహార శుద్ధి, విలువ ఆధారిత సరఫరా వ్యవస్థల అభివృద్ధి, వ్యవసాయ యాంత్రీకరణ, విద్య--విజ్ఞాన భాగస్వామ్యాలు, 'వన్ హెల్త్'తోపాటు పరస్పరం అంగీకరించిన ఇతర రంగాల్లోనూ కలిసి పనిచేయనున్నారు.
భారత వ్యవసాయ పరిశోధనా మండలికి చెందిన అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ వ్యవసాయ వ్యాపారం, ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞాన వాణిజ్యీకరణతోపాటుసీఎస్ఆర్‌నిధులసమీకరణ విభాగంగాకార్యకలాపాలునిర్వహిస్తోంది.

## సమర్థవంతమైన అటవీ నిర్వహణకు సామర్థ్య పెంపు ప్రాజెక్టు వర్క్‌షాప్ ప్రారంభం
## ప్రాంతాలవారీ అవసరాలు, స్థానిక పరిజ్ఞానానికి ప్రాధాన్యం ఇవ్వాలి: కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్


**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 25:**
జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) సహకారంతో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన 'సమర్థవంతమైన అటవీ నిర్వహణ కోసం సామర్థ్య పెంపు ప్రాజెక్టు' వర్క్‌షాప్‌ను కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ శుక్రవారం న్యూఢిల్లీలో ప్రారంభించారు.
ఈవర్క్‌షాప్‌లో మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, జైకా ఇండియా సీనియర్ ప్రతినిధి, వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అటవీ శాఖల ప్రతినిధులు, భారతీయ పరిశోధనా సంస్థలు, అటవీ రంగంలోని కేంద్ర శిక్షణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.
2025--26 నుంచి 2031--32 వరకు అమలు చేయనున్న ఈ సామర్థ్య పెంపు ప్రాజెక్టు ద్వారా మారుతున్న అటవీ, వన్యప్రాణుల నిర్వహణ అవసరాలకు అనుగుణంగా క్షేత్రస్థాయి అటవీసిబ్బందిసామర్థ్యాలనుమెరుగుపరచనున్నారు. వాతావరణ, పర్యావరణ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో సిబ్బంది నిర్వహిస్తున్న విభిన్న బాధ్యతలకు తగిన శిక్షణ అందించడం కూడా ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.
పరిశోధన, అభివృద్ధి వ్యవస్థలను బలోపేతం




చేయడంతోపాటు శాస్త్రీయ అధ్యయనాల ఫలితాలను మెరుగైన శిక్షణ కార్యక్రమాలు, సుస్థిరఅటవీ నిర్వహణ పద్ధతులుగా మార్చేందుకు ప్రాజెక్టు దోహదపడనుంది.
వర్క్‌షాప్ ప్రారంభ సమావేశంలో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ అటవీ రంగంలో భారత్--జపాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న సహకారంలో ఈ ప్రాజెక్టుఒకకీలకమైలురాయిగా నిలుస్తుందన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం, అడవులపై ఆధారపడి జీవిస్తున్న ప్రజల జీవనోపాధికి మద్దతు అందించడంలో అటవీ సంపద కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.
క్షేత్రస్థాయి అటవీ సిబ్బంది కార్యనిర్వహణ, పరిపాలన సామర్థ్యాలను మరింత బలోపేతం చేయాల్సినఅవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రాంతాలవారీ పరిస్థితులకు అనుగుణంగా స్థానిక పరిజ్ఞానం, సవాళ్లను ప్రతిబింబించే సామర్థ్య పెంపు శిక్షణ మాడ్యూళ్లను రూపొందించాలని సూచించారు. తాజా శాస్త్రీయ విధానాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల ఆధారంగా ఆచరణాత్మక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.
అటవీఅగ్నిప్రమాదాలనిర్వహణ ప్రపంచవ్యాప్తంగా ప్రధాన సవాలుగా మారిందని భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, జీవవైవిధ్య పరిరక్షణ, వాతావరణ మార్పులపై చర్యల విషయంలో సాంకేతిక, క్షేత్రస్థాయి సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ ప్రాజెక్టులో విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. సామర్థ్య పెంపు కార్యక్రమాలు తరగతి గది శిక్షణకే పరిమితం కాకూడదని మంత్రి స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతలు, క్షేత్రస్థాయిలో ఉత్తమ విధానాల అమలుపై ప్రధానంగా దృష్టి సారించడంతోపాటు స్థానిక సమాజాల పరిజ్ఞానం, అనుభవాలను కూడా సమీకరించాలని సూచించారు.

## క్రియాశీల గెలాక్సీల శక్తి రహస్యాలను ఛేదించనున్న బ్లేజార్ల ఎక్స్‌రే సంకేతాలు

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
అత్యధిక శక్తివంతమైన రేడియేషన్‌ను విడుదల చేసే బ్లేజార్లను ఖగోళ శాస్త్రవేత్తలు పరిశీలించి, వాటిలోఎక్స్‌రేఉద్గారాలమూలాలకుసంబంధించిన కొత్త సంకేతాలను గుర్తించారు. ఈ పరిశోధన ద్వారా బ్లేజార్ల చుట్టూ ఉండే అత్యంత తీవ్రమైన భౌతిక పరిస్థితులతోపాటు క్రియాశీల గెలాక్సీలు శక్తిని ఎలా పొందుతున్నాయనే అంశంపై మరింత అవగాహన ఏర్పడనుంది.
విశ్వంలో అత్యంత శక్తివంతమైన బ్లేజార్లు
విశ్వంలో అత్యంత శక్తివంతమైన ఖగోళ వస్తువుల్లో బ్లేజార్లు ముఖ్యమైనవి. వీటి కేంద్రాల్లో ఉండే అత్యంత భారీ కృష్ణబిలాలు (సూపర్ మాసివ్ బ్లాక్ హోల్స్) క్రియాశీల గెలాక్సీలకు శక్తిని అందిస్తాయి. పదార్థం కృష్ణబిలం వైపు ప్రయాణించే సమయంలో అపారమైన శక్తి విడుదలవుతుంది. అదే సమయంలో అత్యంత వేగంగా కదిలే కణాల శక్తివంతమైన జెట్‌లు దాదాపు నేరుగా భూమివైపు ప్రసరిస్తాయి.
అందువల్లబ్లేజార్లుఅసాధారణంగా ప్రకాశ వంతంగా కనిపిస్తాయి. వీటిలో 'టీఈవీ బ్లేజార్లు' అత్యంత ప్రత్యేకమైనవి. ఇవి టెరా ఎలక్ట్రాన్ వోల్ట్ స్థాయి వరకు చేరుకునే అత్యధిక శక్తిగల గామా కిరణాలను విడుదల చేస్తాయి.
నాలుగు బ్లేజార్లపై అధ్యయనం
బ్లేజార్ల నుంచి వెలువడే శక్తివంతమైన జెట్‌లు భూమివైపే ఉండటంతో వాటి ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌లో జెట్‌ల ఉద్గారాలే ప్రధానంగా కనిపిస్తాయి. దీంతో కృష్ణబిలం చుట్టూ ఉండే అక్రీషన్ డిస్క్ వంటి



గెలాక్సీలోని ఇతర ప్రాంతాల నుంచి వెలువడే రేడియేషన్‌ను గుర్తించడం కష్టమవుతోంది.
ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన స్వయంప్రతిపత్తి సంస్థ---నైనిటాల్‌లోని ఆర్యభట్ట పరిశీలనాత్మక విజ్ఞాన పరిశోధనా సంస్థ (ఏరీస్) శాస్త్రవేత్తలు నాలుగు బ్లేజార్లను అధ్యయనం చేశారు. అత్యధిక శక్తి రేడియేషన్‌ను విడుదల చేసే ఎంఆర్‌కే 421, ఎంఆర్‌కే 501, పీజీ 1553o113, పీకేఎస్ 2155-304 బ్లేజార్లను పరిశీలించారు.
పరిశోధకులు రియా భౌమిక్, అలోక్ సి. గుప్తా నాసాకు చెందిన నైసర్, న్యూస్టార్ అంతరిక్ష టెలిస్కోపుల సమాచారాన్ని ఉపయోగించి వీటి ఎక్స్‌రే రేడియేషన్‌ను విశ్లేషించారు.
13 ఎక్స్‌రే పరిశీలనల విశ్లేషణ
నాలుగు టీఈవీ బ్లేజార్లకు సంబంధించిన 13 ఎక్స్‌రే పరిశీలనలను శాస్త్రవేత్తలు విశ్లేషించారు. నైసర్ టెలిస్కోప్ తక్కువ శక్తిగల ఎక్స్‌రేలను పరిశీలించగా, న్యూస్టార్ అధిక శక్తి పరిధిలోని ఎక్స్‌రేలను నమోదు చేసింది. ఈ రెండు టెలిస్కోపుల సమాచారాన్ని కలిపి విశ్లేషించడం ద్వారా బ్లేజార్ల ఎక్స్‌రే ఉద్గారాలపై విస్తృత అవగాహన పొందగలిగారు.
చాలావరకు ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌లను సాధారణ బ్లేజార్ ఉద్గార నమూనాతో వివరించగలిగారు. అయితే ఎంఆర్‌కే 421, ఎంఆర్‌కే 501లకు సంబంధించిన కొన్ని పరిశీలనల్లో తక్కువ ఎక్స్‌రే శక్తుల వద్ద అదనపు ఉద్గార భాగాన్ని గుర్తించారు. ఆ సమయంలో ఈ రెండు బ్లేజార్లు మధ్యస్థ లేదా తక్కువ క్రియాశీల స్థితిలో ఉన్నట్లు తేలింది.
అక్రీషన్ డిస్క్ నుంచి ఎక్స్‌రే ఉద్గారాలు!
ఈ రెండు బ్లేజార్లు తక్కువ క్రియాశీల స్థితిలో ఉన్నప్పుడు జెట్‌ల ఉద్గారాలతోపాటు కృష్ణబిలం చుట్టూ ఉన్న అక్రీషన్ డిస్క్ నుంచి వెలువడిన రేడియేషన్ కూడా ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌కు తోడై ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.
ఎంఆర్‌కే 421లో ఇటువంటి ఆధారాలు గతంలోనూ కనిపించగా, ఎంఆర్‌కే 501లో అక్రీషన్ డిస్క్ ప్రభావానికి సంబంధించిన సంకేతాలు కనిపించడం ఇదే తొలిసారి. అయితే ఈ అంశాన్ని నిర్ధారించేందుకు మరిన్ని పరిశీలనలు అవసరమని శాస్త్రవేత్తలు తెలిపారు.
ఎంఆర్‌కే 421 ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌లో ఒక నిర్దిష్ట శక్తి వద్ద స్వల్ప అదనపు శిఖరాన్ని కూడా గుర్తించారు. దీనికి కచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. టెలిస్కోప్ పరికరం లేదా నేపథ్య ప్రభావాలతో దీనికి సంబంధం ఉండవచ్చని పరిశోధకులు పేర్కొన్నారు.


## హబ్సిగూడ గణనాథుడి సేవలో అసెంబ్లీ స్పీకర్..





**తార్నాక, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 25 :**
హబ్సిగూడలోని నవకార్ గోల్డ్ జ్యూవెల్లరి షాప్ యజమాని అమిత్ జెన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు నిర్వాహకులు స్వాగతం పలికి, ఉత్సవాల వివరాలను తెలియజేశారు. అనంతరం మండప నిర్వాహకులు సుమారు 5 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మండపం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవేశంలో అదుపు-మాటల్లో పొదుపు




**ట్రైనెట్ న్యూస్ ప్రత్యేక కథనం:**

వ్యక్తి మరుసటి రోజు జరగబోయే క్రికెట్ మ్యాచ్ కోసం చాలా రోజుల నుంచి కష్టపడుతున్నాడు. చాలా బాగా ప్రాక్టీస్ చేశాడు. సరిగ్గా మ్యాచ్ ప్రారంభమైన తర్వాత బ్యాటింగ్ చేయడం కోసం బ్యాట్ పట్టుకొని గ్రౌండ్లోకి దిగగానే ఆటలో అతని ప్రత్యర్థి వర్గం వాళ్లు ఒక కొత్త వ్యక్తిని బౌలర్ గా దించడం జరిగింది. ఇతనికి ఆ బౌలర్ యొక్క బంతి వేసే స్వభావం గురించి ముందుగా ఒక అవగాహన లేకపోవడం వలన సరిగ్గా పరుగులు చేయలేకపోతున్నాడు.

ఇది గమనించిన ప్రేక్షకుల్లో ఒక వ్యక్తి "మ్యాచ్ ఆడడం రానప్పుడు ఎందుకు రావాలి? మీకు పరుగులు తీయడం చేతకాదా?" అంటూ అరవడం మొదలుపెట్టాడు. ఆ మాటలు వినపడిన ఈ వ్యక్తికి చాలా కోపం వచ్చింది. ఇప్పుడు అతని ముందు రెండు మార్గాలు ఉన్నాయి.

మొదటిది: ఆ బ్యాట్ ని పక్కనపెట్టి, విమర్శించిన ఆ వ్యక్తి దగ్గరికి నేరుగా వెళ్లి "నేను ఈ మ్యాచ్ కోసం ఎన్ని రోజుల నుంచి కష్టపడుతున్నానో తెలుసా నీకు? కనీసం ఆడడమైనా వచ్చా నీకు? నువ్వు ఎప్పుడైనా క్రికెట్ ఆడావా? నా బ్యాటింగ్ గురించి విమర్శించే హక్కు నీకు ఎవరు ఇచ్చారు?" అంటూ అతనితో వాదనకు దిగవచ్చు.

రెండవది: నిజంగానే తను ప్రేక్షకులు ఆశించినంతగా పరుగులు తీయలేకపోవడం వల్లనే అతడు విమర్శించాడు కదా అని అర్థం చేసుకొని మరుసటి మ్యాచ్ కోసం మరింత శ్రద్ధగా, మరింత చాకచక్యంగా ప్రాక్టీస్ చేయడం ద్వారా తదుపరి పోటీల్లో ప్రేక్షకులు ఊహించిన దానికన్నా ఎక్కువ పరుగులు చేసి తనేంటో నిరూపించుకోవచ్చు.

ఇక్కడ మొదటిది ఆవేశంతో కూడుకున్న పని. రెండవది ఆలోచనతో కూడుకున్న పని. ఎదుటి వారు చేసే ప్రతి విమర్శకూ మనం సమాధానం చెప్పనవసరం లేదు. ఆ విమర్శ నిజంగా మన మంచి కోరి లేదా మన ఎదుగుదల కోరి, మనం మరింతగా రాణించేలా దోహదపడే విమర్శనా లేక మన మీద ద్వేషంతోనో, అసూయతోనో, మనల్ని బాధపెట్టేందుకు చేసే విమర్శనా అనేది ఒక్కసారి ఆలోచించాలి.

నిజంగా మన మేలుకోరి చేసే సద్విమర్శ అయితే అందులో మన వల్ల జరిగిన తప్పేంటో అర్థం చేసుకొని మరోసారి అలా జరగకుండా చూసుకోవాలి.

ఒకవేళ మన మనసు నొచ్చుకోడానికే అవతలి వాళ్ళు విమర్శలు చేసినట్లయితే, మన వృత్తిపట్ల మరింత నిబద్ధతతో, ఒక ప్రణాళికతో ఏదైనా ఒక విజయం సాధించి, వారి విమర్శలకు సమాధానంగా అందించాలి. అంతేగాని మనం మంచి వారమని గానీ, మనం బాగానే పనిచేస్తున్నామని గానీ, ఎదుటివారిని భయపెట్టో, బెదిరించో మనం వారిని ఒప్పించలేము.

కాబట్టి మన ఆవేశం అదుపులో ఉండి మాట పొదుపుగా ఉంటే మనం ప్రశాంతంగా ఉండగలుగుతాము. మనల్ని రెచ్చగొట్టేలా ఎదుటివారు చేసే విమర్శలకు మనం స్పందిస్తూ పోతే వారి ఉచ్చులో పడిపోతాము ఇక ఎప్పటికీ వారి విమర్శలు ఆగవు, మన సమాధానాలు ఆగవు. విమర్శ చేసే వ్యక్తి, అతని ప్రవర్తన, విమర్శ చేసిన సందర్భం, సమయం అన్నింటిని బట్టి మనం ఎలా స్పందించాలో ఒక నిర్ణయానికి వచ్చిన తరువాతే స్పందించాలి.

**చివరగా ఒక్క మాట:**

క్రికెట్లో ఆట ఆడే వాళ్ళు టీంలో 11 మంది ఉంటారు, చూసే ప్రేక్షకులు మాత్రం వేళల్లో ఉండొచ్చు. వారికి నచ్చినపుడు ప్రశంసిస్తారు, ఆట నచ్చనప్పుడు విమర్శిస్తారు, కానీ వాళ్ళు ఎప్పుడూ ప్రేక్షకులు మాత్రమే ఆటగాళ్లు కాదు. అలాగే మన జీవితం కూడా ఒక ఆటనే. ఏ వ్యక్తి అయిన పూర్తిగా అన్నీ నేర్చుకునే ఈ భూమి మీదకు రాడు. ఒక్కొక్కటీ నేర్చుకుంటూ జీవిస్తాము. నచ్చిన వాళ్ళు మెచ్చుకుంటారు, నచ్చని వాళ్ళు విమర్శిస్తారు.

దేవుడు సృష్టించిన ఈ మనుషుల్లోనే ఒక్కొక్కరూ ఒక్కో దేవుణ్ణి ఇష్టపడతారు. అలాంటిది మనం మామూలు మనుషులం, మనమంటే నచ్చని వాళ్ళు ఉండడం సహజం. ఎందుకంటే అందరి ఆలోచనలు ఒకేలా ఉండవు, అందరూ పెరిగిన వాతావరణం ఒకే విధంగా ఉండకపోవచ్చు. కాబట్టి "నన్నే విమర్శిస్తున్నారు,నన్నే ఎందుకు ఇలా అంటున్నారు, నాకే ఇలా ఎందుకు జరిగింది" అంటూ ప్రశ్నల్లోనే ఇరుక్కుపోకుండా, సరైన సమయంలో, సరైన విజయంతో ఆ విమర్శలకు సమాధానం చెప్పండి. అంతేగానీ మనల్ని విమర్శిస్తూ వారు ఆహ్వానించే ప్రతి యుద్ధంలో మనం పాల్గొనాల్సిన పని లేదు.

విమర్శించే వాళ్ళతో రాజీ పడమనట్లేదు, భయపడమనట్లేదు కానీ ఆ విమర్శని ఎలా ఎదుర్కోవాలో ఆలోచించాలి అంటున్నాను.

M. Jaya Krishna Reddy
M.S. (Counselling & Psychotherapy)
Motivational Speaker
Cell: 9640 21 55 41

## గణపతి లడ్డు కైవసం చేసుకున్న మేడి స్వామి మౌర్య

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలపెట్టిన గణనాథుని దగ్గర వేలం పాటలో లడ్డు కైవసం చేసుకున్న గ్రామ యువకుడు మేడి స్వామి మౌర్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని వర్షాలు పడుతూ పంటలు మంచిగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులు భారీ సంఖ్యలో



పాల్గొని గణనాథుని ప్రసాదం స్వీకరించారు.

## ఎస్జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పల్లెర్ల విద్యార్థులు





**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**

ఎస్జీఎఫ్ఐ ఉమ్మడి నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ చెరువన్నారం పాఠశాలలో నిర్వహించిన 14, 17 సంవత్సరాల బాలబాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి తండా రాదేశ్ 14 సంవత్సరాల బాలుర విభాగంలో, అదే విధంగా ప్రణతి 14 సంవత్సరాల బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటనరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు డాక్టర్ జెట్ట రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, నిరంతర సాధన ఫలితంగానే ఈ ఎంపిక సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచిపేరుతీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎఎంపీఎస్ చైర్మన్ సుమిత్ర,గ్రామ సర్పంచ్ తండ మంజుల,పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# సాంకేతిక సార్వభౌమత్వంతోనే దేశ సార్వభౌమత్వం
## కీలక రంగాల్లో దిగుమతి సాంకేతికతపై ఆధారపడకూడదు

**పరిశ్రమలు భాగస్వాములుగా కాకుండా సహ--సృష్టికర్తలుగా మారాలి**
**కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**

దేశ సార్వభౌమత్వ పరిరక్షణకు సాంకేతిక సార్వభౌమత్వం అత్యంత కీలకమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థ, భద్రత, అభివృద్ధికి కీలకమైన రంగాల్లో భారత్ నిరంతరం విదేశీ సాంకేతికతపై ఆధారపడకూడదని స్పష్టం చేశారు.

న్యూఢిల్లీలోని పూసా ఎన్ఏఎస్సీ కాంప్లెక్స్‌లో ఉన్న సి.ఆర్. సుబ్రమణియం హాల్‌లో నిర్వహించిన శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి (సీఎస్ఐఆర్) 85వ వ్యవస్థాపక దినోత్సవంలో మంత్రి ప్రసంగించారు.

కీలకమైన రంగాల్లో దేశం ఎదుర్కొంటున్న సాంకేతిక ఆధారపడటాన్ని సీఎస్ఐఆర్ ప్రయోగశాలలు గుర్తించాలని సూచించారు. పనితీరు, నాణ్యత, ధరలో అంతర్జాతీయ సాంకేతికతతో పోటీ పడగల స్వదేశీ పరిష్కారాలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. దిగుమతులకు ప్రత్యామ్నాయాలను రూపొందించడానికే పరిమితం కాకుండా ప్రపంచానికి సాంకేతికతను అందించే దేశంగా భారత్ ఎదగాలని ఆకాంక్షించారు.

**స్వాతంత్ర్యానికి ముందే సీఎస్ఐఆర్ ప్రస్థానం**

భారత స్వాతంత్ర్యానంతర ప్రగతికి నాయకత్వం వహించిన అతికొద్ది సంస్థల్లో సీఎస్ఐఆర్ ఒకటని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందే 1942లో ఈ సంస్థ తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఎనిమిది దశాబ్దాలకు పైగాగొప్పశాస్త్రీయవారసత్వాన్నినిర్మించుకోవడంతోపాటు అనేక రంగాల్లో పరిశోధన సామర్థ్యాలను అభివృద్ధి చేసిందన్నారు.ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పరిశోధనలను నిరంతరం పునరుద్ధరించడం ద్వారా సీఎస్ఐఆర్ తన శాస్త్రీయ వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. గత విజయాలపైనే ఆధారపడకుండా ఎప్పటికప్పుడు జాతీయ అవసరాలకు అనుగుణంగా పరిశోధనా ప్రాధాన్యాలను మార్చుకోవాలన్నారు.

**రాష్ట్రాలకు ప్రత్యేక గుర్తింపునిచ్చిన ప్రయోగశాలలు**

తోలు సాంకేతికత, ఆభరణాలు, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, రహదారి నిర్మాణం, ఆహార సాంకేతికత, అంతరిక్ష రంగాల్లో సీఎస్ఐఆర్ ప్రయోగశాలలు విశేషమైన ఫలితాలను సాధించాయని మంత్రి తెలిపారు. వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలు తమ ప్రత్యేక శాస్త్రీయ, సాంకేతిక విజయాలను సీఎస్ఐఆర్ ప్రయోగశాలలతో అనుసంధానించుకునే పరిస్థితి ఏర్పడటం సంతోషకరమన్నారు.

గత దశాబ్దంలో శాస్త్రీయ విజయాలు ప్రజలకు



మరింత చేరువయ్యాయని చెప్పారు. ప్రజల జీవన సౌలభ్యాన్ని పెంచేందుకు అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలు, వాటి ప్రయోజనాల గురించి వారికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయ సంస్థలు, సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

పరిశోధన నుంచి వినియోగం వరకు వేగం పెరగాలి

ప్రయోగశాల నుంచి పరిశ్రమకు, ఆవిష్కరణ నుంచి ఆచరణాత్మక వినియోగానికి సాంకేతికత చేరుకునే సమయాన్ని సీఎస్ఐఆర్ తగ్గించాలని జితేంద్ర సింగ్ చెప్పారు. పరిశోధన పూర్తయిన తర్వాత పరిశ్రమ భాగస్వామి కోసం వెతికే సంప్రదాయ విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. సమస్యను గుర్తించే దశ నుంచే పరిశ్రమలను భాగస్వాములను చేయాలన్నారు.

"పరిశ్రమలు కేవలం భాగస్వాములుగా కాకుండా సాంకేతికతకు సహ--సృష్టికర్తలుగా మారాలి. శాస్త్రవేత్తలకు సైన్స్, సాంకేతిక అవకాశాలపై అవగాహన ఉంటే, పరిశ్రమలకు మార్కెట్, ఉత్పత్తి విస్తరణ, ధరలు, వినియోగదారుల అవసరాలపై అవగాహన ఉంటుంది. ప్రారంభం నుంచే ఈ రెండు సామర్థ్యాలు కలిస్తే పరిశోధనలను విజయవంతంగా సాంకేతికతలుగా మార్చవచ్చు" అని వివరించారు.

పెద్ద కంపెనీలు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు సీఎస్ఐఆర్ ప్రయోగశాలలను పరిశోధన--అభివృద్ధి భాగస్వాములుగా భావించాలని కోరారు. స్టార్టప్‌ను ప్రారంభించడం సులభమే అయినా, దానిని నిలబెట్టాలంటే సాంకేతికత, పరిశ్రమ, మార్కెట్ మధ్య బలమైన అనుసంధానం అవసరమన్నారు.

కీలక సాంకేతికతలపై దేశానికే నియంత్రణ ఉండాలి

వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో సాంకేతిక స్వావలంబన ప్రాధాన్యం మరింత పెరిగిందని మంత్రి తెలిపారు. అణుశక్తి, స్వచ్ఛ ఇంధనం, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాల్లో కీలక సాంకేతికతలను దేశీయంగా అభివృద్ధి చేసి, వాటిపై నియంత్రణ సాధించాల్సిన అవసరం ఉందన్నారు.

నేషనల్ క్వాంటమ్ మిషన్, ఇండియా ఏఐ మిషన్, ఇండియా జీనోమ్ మిషన్‌లను ప్రస్తావిస్తూ శాస్త్ర, సాంకేతిక రంగంలో భారత్ వివిధ తరాలు, మంత్రిత్వ శాఖలను అనుసంధానించే విధానాన్ని అనుసరిస్తోందన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వంతోపాటు దేశమంతా సమష్టిగా పనిచేస్తోందని తెలిపారు.

**భవిష్యత్తు అవసరాలపై దృష్టి**

విద్యుత్ ట్రాక్టర్లు, స్వదేశీ ఔషధ సాంకేతికతలు, ఆహార సాంకేతికతలు, నిరంతర ప్రవాహ ఉత్పత్తి ప్రక్రియలు, అధునాతన రహదారి సాంకేతికతలు, సౌరశక్తి పరిష్కారాలు, యంత్రాలతో మురుగు కాలువల శుభ్రత వంటి సీఎస్ఐఆర్ ఆవిష్కరణలను మంత్రి ప్రస్తావించారు.

శాస్త్రీయ పరిశోధనల ఫలితాలు ప్రజలు, పరిశ్రమలు, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలిగించేలా ఉండాలని చెప్పారు. రైతులు, ఇతర భాగస్వాములతో శాస్త్రీయ సంస్థలు నిరంతరం సంప్రదింపులు జరపడం ద్వారా ప్రయోగశాలల్లో జరుగుతున్న పరిశోధనలపై ప్రజలకు అవగాహన కలుగుతుందన్నారు.

సీఎస్ఐఆర్ మస్కట్ 'సిరా' ఆవిష్కరణ

వ్యవస్థాపక దినోత్సవంలో సీఎస్ఐఆర్ ఆవిష్కరణలు, పరిశోధనలకు ప్రతినిధిగా రూపొందించిన నూతన మస్కట్ 'సిరా'ను జితేంద్ర సింగ్ ఆవిష్కరించారు. సీఎస్ఐఆర్ఏ85 ప్రత్యేక తపాలా బిళ్ల, ఇండస్ట్రీ కనెక్ట్ వీడియో, టెక్నాలజీ కాంపెండియంను విడుదల చేశారు.

సీఎస్ఐఆర్--పరిశ్రమల సాంకేతిక ప్రదర్శన, సాంకేతిక పరిజ్ఞాన బదిలీలు, సై--ఆర్ట్ గ్యాలరీని కూడా ఏర్పాటు చేశారు. సీఎస్ఐఆర్ ప్రయోగశాలల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమల ప్రతినిధులు, స్టార్టప్‌ల ప్రతినిధులతోపాటు 14 దేశాలకు చెందిన 40 మందికిపైగా రాయబారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా 37 ప్రయోగశాలలు

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన విభాగం కార్యదర్శి, సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. కళైసెల్వి మాట్లాడుతూ సీఎస్ఐఆర్ఏ85 చారిత్రకంగా, శాస్త్రీయంగా, వ్యూహాత్మకంగా కీలకమైన మైలురాయిగా పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 37 ప్రయోగశాలలు, 10 వేల మందికిపైగా సిబ్బందితో సీఎస్ఐఆర్ విభిన్న శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో పనిచేస్తోందని తెలిపారు.

**2047ను దాటి ప్రగతి సాధించాలి**

వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో సీఎస్ఐఆర్‌కు ప్రత్యేక బాధ్యత ఉందని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. దేశం 2030, 2047 సంవత్సరాల కోసం దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేస్తున్న నేపథ్యంలో సీఎస్ఐఆర్ తన శాస్త్రీయ వారసత్వాన్ని 2047ను దాటి ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

పరిశోధనలను వేగంగా సాంకేతికతలుగా మార్చడం, పరిశ్రమలతో బలమైన భాగస్వామ్యాలు, సాంకేతిక స్వావలంబన, భవిష్యత్తు జాతీయ అవసరాలకు అనుగుణంగా పనిచేయడం సీఎస్ఐఆర్ తదుపరి ప్రస్థానానికి ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని మంత్రి సూచించారు.

## మాచర్లలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ ఆధ్వర్యంలో..
## ఘనంగా జరిగిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి వేడుక..

**ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాట ఉన్నంతవరకు చనిపోయినా సజీవుడే.. డాక్టర్ కమలాసన్ రావు**

**, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**

గాన గంధర్వుడు, గొప్ప నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాట బ్రతికున్నంత వరకు చనిపోయినా లోకంలో సజీవంగా ఉన్నట్లేనని డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ముటుకుల కమలాసన్ రావు అన్నారు.మాచర్లలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 6వ వర్ధంతి కార్యక్రమాన్ని డా. ఎస్.పి.బాల సుబ్రహ్మణ్యం కళాపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలోని రామాటాకీస్ లైన్లో ఉన్న కౌముధి స్కానింగ్ సెంటర్లో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కమలాసన్ రావు మాట్లాడుతూ.. బాలసుబ్రహ్మణ్యం అన్ని భాషలలో 40 వేలకు పైగా పాటలు పాడిన గొప్ప గాయకుడని, ఆయన పాడిన భక్తి పాటలను ప్రతిరోజు దేవాలయాలపై ఉదయాన్నే వింటూ భక్తిపారవశ్యంలో తరించిపోయే

వారు ఎంతో మంది ఉన్నారని అన్నారు.భక్తి పాటలే కాకుండా లవ్ మెలోడీ, ట్రాజిడీ, హాస్యం, శృంగార భరితమైన పాటలు, యువతను, ఉద్రూతలూగించే హుషారైన పాటలు ఇలా అన్ని వయస్కుల వారు



ఆసక్తిగా వినగలిగే పాటలు పాడిన గొప్ప గాయకుడని, అంతటి గాయకుడు తెలుగు సినీ పరిశ్రమలో పుట్టబోడని కొనియాడారు. కరోన మహమ్మారి ఆయనను పొట్టన పెట్టుకుందని, ఆయన మరణం సంగీత ప్రియులకు, తెలుగు ప్రజలకు తీరని లోటును మిగిల్చిందని అన్నారు. ఈటీవీలో ప్రారంభించిన పాడుతా తీయగా కార్యక్రమం ద్వారా అనేక మంది గాయనీ గాయకులను తయారుచేసి సినీ పరిశ్రమకు అందించిన ఘనత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకే దక్కుతుందన్నారు. అనంతరం కళా పరిషత్ అధ్యక్షులు పఠాన్ జాన్ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్పి బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో బాలసుబ్రమణ్యం జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జూన్ మాసంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో మాచర్ల పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో "స్వర నీరాజనం" మెగా పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి సంవత్సరం ఈ పోటీలకు సుమారు 150 మంది గాయనీ గాయకులు పాల్గొనడం జరుగుతుందన్నారు.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గొప్ప గాయకుడని, ఆయన పాడిన పాటలను వింటుంటే ఎంతటి బాధనైనా మరిచిపోయే విధంగా మనసు ఉల్లాసంగా ఉంటుందని, పాట ఉన్నంతవరకు ఆయన ప్రతి ఒక్కరిలో బ్రతికే ఉంటారని అన్నారు.కళా

పరిషత్ ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు 2001లో పద్మశ్రీ అవార్డు, 2011లో పద్మభూషణ్, ఆయన మరణానంతరం పద్మవిభూషణ్ అవార్డులు ఇచ్చి భారత ప్రభుత్వం ఘనంగా సత్కరించినట్లు పేర్కొన్నారు. అంతేకాక తెలుగు సినీ పరిశ్రమలో ఫిలింఫేర్,సైమా అవార్డులతో పాటు పలు భాషల్లో పాడిన పాటలకు ఆయా రాష్ట్రాలకు చెందిన సినీ పరిశ్రమలు, ప్రభుత్వాలు అనేక అవార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కళాపరిషత్తు తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాగులూరి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిషత్ సభ్యులు కె. శివశంకర్,గట్ల కోటిరెడ్డి,ఇల్లూరి పుల్లారెడ్డి,పులుసు శ్రీనివాసరెడ్డి, బాహాటం శేషగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్, కోనంపేట కేంద్రాలలో అంగన్వాడి పోషణ ఉత్సవ్ కార్యక్రమం

**, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**

అక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నెహ్రూ నగర్ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ రూపాలక్ష్మీ ఆధ్వర్యంలో కోనంపేట అంగన్వాడి కేంద్రం సూపెర్వైజర్ హుసేనమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ పోషణ ఉత్సవ్ కార్యక్రమంను నిర్వహించడం జరిగినది పోషణ ఉత్సవ్ సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7తారీకు వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడతాయని సూపర్వైజర్ రూపా లక్ష్మిహుసేనమ్మ తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించాల్సిన సేవలు అంగన్వాడీ కార్యకర్త గర్భిణీలకు, బలితాలకు, చిన్నపిల్లకు ఎలాంటి పోషణ ఇవ్వాలి 3 నెలల నుండి 3 సంవత్సరాల చిన్నారులకు అలాగే 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాలపిల్లలకు ఎలాంటి పోషణ



ఇవ్వాలో తెలియజేసారు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల వివరాలు కొత్తగా వచ్చే గర్భిణీలా లిస్ట్ నమోదు చేయాలి పిల్లల ఎత్తు, బరువులు, కొలతల ను ఎప్పటికప్పుడు పోషణ యాప్ లో నమోదు చేయాలనీ సూపెర్వైజర్స్ తెలియజేసారు మెనూ చార్ట్ గురించి




లబ్ది దారులకు వివరించారు ఈ కార్యక్రంలో అంగన్ వాడి కార్యకర్తలు గంట లక్ష్మిదేవి, నాగమణి, అంగన్వాడీ సహాయకురాళ్లు అనిషా, రామలక్ష్మి, గర్భిణీలు, పిల్లలు తల్లులు,, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## పల్నాడు జిల్లాలో వైభవంగా వినాయక నిమజ్జనం -- భక్తిశ్రద్ధలతో ముగిసిన ఉత్సవాలు

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. నిమజ్జన వేడుకలను భక్తులు కోలాహలంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఘనంగా నిమజ్జన యాత్ర: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాధులను భక్తులు మేళతాళాలు, బాణాసంచా పేలుళ్ల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి జలాశయాల్లో నిమజ్జనం చేశారు. భక్తుల జై గణేష్ నినాదాలతో పట్టణాలు, గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: నిమజ్జన కార్యక్రమం సందర్భంగా స్థానిక యంత్రాంగం మరియు పోలీసులు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన



భద్రతా చర్యలు చేపట్టారు. ప్రధాన మార్గాల్లో ప్రత్యేక నిఘా ఉంచి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అధికారులు పర్యవేక్షించారు.

## చింతలపూడి అశోక్ కుమార్, అద్దంకి నియోజకవర్గ ఇంచార్జ్



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ మరణంపై అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త, డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి మరియు విచారం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ... ఒక వైద్యుడిగా కాకుమాను రాజశేఖర్ అకాల మరణం తనను ఎంతగానో కలచివేసిందని, ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కాకుమాను రాజశేఖర్ ది సహజ మరణం కాదని, ఇది ముమ్మాటికీ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా చేసిన హత్యేనని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని స్పష్టంగా అర్థమవుతోందని మండిపడ్డారు.

రాష్ట్రంలో మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహణలో మరియు నియామక ప్రక్రియలో కూటమి ప్రభుత్వం భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడిందని, నిరుద్యోగుల భవితతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. ఈ అక్రమాలను నిరసిస్తూ విజయవాడలోని శాప్ (SAAP) కార్యాలయం వద్ద నిర్వహించిన మహా నిరసన కార్యక్రమంలో కాకుమాను రాజశేఖర్ ప్రత్యక్షంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. ఆ శాంతియుత ధర్నా సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు అత్యంత అమానుషంగా వ్యవహరించారని, కాకుమాను రాజశేఖర్‌ను లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఆయన గుండెల మీద తీవ్రంగా గుద్దడం వల్లే ఆయన ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.

ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తున్న నాయకులపై ఉద్దేశపూర్వకంగా భౌతిక దాడికి పాల్పడి హతమార్చాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ దుర్ఘటనపై అత్యున్నత స్థాయి సమగ్ర విచారణ జరిపించాలని, కాకుమాను రాజశేఖర్ మరణానికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా బాధ్యులైన పోలీసు అధికారులపై, ప్రభుత్వ పెద్దలపై తక్షణమే హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండించాలని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాక్షేత్రంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## యువతిని ముక్కలుగా నరికిన భయానకం.. అసలు ఆ కిరాతకుడు ఎవడో?

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:


పూర్తి వార్తా వివరాలు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఒక దారుణమైన హత్యోదంతానికి సంబంధించిన విచారణలో విస్మయకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఒక యువతిని అత్యంత కిరాతకంగా ముక్కలుగా నరికిన ఈ ఉదంతంపై పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.

ఈ భయానక ఘటనకు సంబంధించిన లోతైన ముఖ్యాంశాలు క్రింది విధంగా ఉన్నాయి:

మృతదేహం లభ్యం: ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్‌లో ఈ నెల 18వ తేదీన ఒక యువతికి సంబంధించిన శరీర భాగాలు కొట్టుకొచ్చినట్లు గుర్తించారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలకు గురిచేసింది.

మృతురాలి గుర్తింపు: కెనాల్‌లో లభ్యమైన ఆ మృతదేహం మంగళగిరికి చెందిన కళ్యాణిగా పోలీసులు దర్యాప్తులో నిర్ధారించారు. కుటుంబ సభ్యుల విచారణ: ఈ కేసులో గురువారం రాత్రి పోలీసులు మృతురాలి తమ్ముడైన



నాగరాజును అదుపులోకి తీసుకొని లోతుగా విచారించారు.

వ్యక్తిగత వివరాలు: పోలీసుల విచారణలో భాగంగా కళ్యాణి ఒక బిర్యానీ సెంటర్‌లో వెయిటర్‌గా పనిచేసేదని తేలింది. అంతేకాకుండా, ఆమె తన భర్త నుంచి విడిపోయి విజయవాడకు చెందిన ఒక వ్యక్తితో కలిసి సహజీవనం సాగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

ఈ దారుణ హత్య వెనుక అసలు దోషి ఎవరు? ఆ యువతిని ఎందుకు అంత క్రూరంగా అంతం చేశారు? అనే కోణంలో పోలీసులు కూలంకషంగా విచారణ జరుపుతున్నారు.

## శ్రీకాకుళం జిల్లాలో నదులకు వరద పోటు: అప్రమత్తమైన యంత్రాంగం



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

పూర్తి వార్తా వివరాలు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాల కారణంగా నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. నాగావళి, వంశధార, బహుద నదులకు వరద పోటు తీవ్రంగా పెరిగింది. ఈ నదుల ఉధృతికి సంబంధించిన పూర్తి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

నాగావళి నది: నాగావళి నదిలో వరద నీటి ప్రవాహం భారీగా పెరిగింది. ఇందులో ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 59,700 క్యూసెక్కులుగా నమోదైంది.

వంశధార నది: వంశధార నదిలో ఇన్‌ఫ్లో 41,425 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 42,926 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. బహుద నది: బహుద నదిలోకి 34,656 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

అధికారుల అప్రమత్తత: నదుల ఉధృతి క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే అప్రమత్తం చేశారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

## వర్షాలకు ఇద్దరు మృతి.. అంత్యక్రియలకు తీవ్ర అవస్థలు: హృదయ విదారక ఘటన

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

పూర్తి వార్తా వివరాలు మరియు లోతైన విశ్లేషణ:

విజయనగరం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు మరియు చలి తీవ్రత ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా చోటుచేసుకున్న ఒక విషాదకర ఘటన స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది.

ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ముఖ్యాంశాలు క్రింది విధంగా ఉన్నాయి:

మృతుల వివరాలు: విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం పెద్దకాథ గ్రామంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు మరియు చలి తీవ్రతకు ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. మృతులను సామిరెడ్డి పరదేశమ్మ (65), నింగిరెడ్డి లక్ష్మునాయుడు (63)గా గుర్తించారు.

దారి లేక తీవ్ర అవస్థలు: శ్మశానవాటికకు వెళ్లేందుకు సరైన దారి లేకపోవడం వల్ల మృతదేహాలను అంత్యక్రియల నిమిత్తం తరలించడానికి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



వాగు దాటించి తరలింపు: ఎడతెరిపి లేని వర్షాలతో కష్టాలు ఎదురైనప్పటికీ, చివరికి గ్రామస్తులంతా కలిసి ఏడుంపుల గెడ్డ వాగు దాటించి మృతదేహాలను కష్టపడి తరలించారు.

గ్రామాల్లో మౌలిక వసతులు, ముఖ్యంగా శ్మశానవాటికలకు సరైన రోడ్డు మార్గాలు లేకపోవడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు ఈ ఘటనే ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది.

## మెగా డీఎస్సీ క్రీడా కోటా కుంభకోణం: వైయస్సార్సీపీ ప్రశ్నల వర్షం

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

పూర్తి వార్తా వివరాలు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం మెగా డీఎస్సీ నియామకాలు మరియు క్రీడా కోటా అంశాలు అత్యంత కీలకమైన చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాదనలు తారాస్థాయికి చేరుకున్నాయి. డీఎస్సీ నియామక ప్రక్రియలో అలాగే క్రీడా కోటా కేటాయింపుల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయంటూ వైయస్సార్సీపీ గట్టిగా ఆరోపిస్తోంది.

ఈ వివాదానికి సంబంధించి వైయస్సార్సీపీ ప్రధానంగా నాయకులను టార్గెట్ చేస్తూ వరుస సంధించిన ప్రశ్నలకు సంబంధించిన లోతైన ముఖ్యాంశాలు క్రింది విధంగా ఉన్నాయి:

డీఎస్సీ అక్రమాలపై వైయస్సార్సీపీ లేవనెత్తిన




ఎనిమిది ప్రశ్నలకు ఎలాంటి బుకాయింపులు లేకుండా స్పష్టంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేవలం బహిరంగ సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం కాదని, దమ్ముంటే మీడియా ముందుకు వచ్చి తగిన ఆధారాలతో నిజాలు నిరూపించాలని సవాల్ విసిరారు.

డీఎస్సీ క్రీడా కోటా నియామకాలలో స్పష్టమైన అక్రమాలు జరిగాయని, అందులోనే వారు అడ్డంగా దొరికిపోయారని వార్తల్లో పేర్కొన్నారు.

ఈ క్రీడా కోటా కుంభకోణంపై విచారణ అనగానే అసలు నిజాలు బయటపడతాయన్న భయంతోనే వెనకడుగు వేసి పారిపోతున్నారని వైయస్సార్సీపీ తీవ్ర స్థాయిలో మండిపడింది.

ఈ విధంగా మెగా డీఎస్సీ క్రీడా కోటా అంశంపై రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

## “అభివృద్ధి నిరంతర ప్రక్రియ
## అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించవద్దని ఎవరు ఎన్ని అటాకాలు కలిగించిన అభివృద్ధిని ఆపలేరు”

**-వినాయక నవరాత్రి ముగింపు ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా శాంతి యుతంగా జరుపుకోవాలి..**

**-విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఎన్నికల వరకు రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే నా లక్ష్యం: ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**





త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్ డి ఎఫ్ నిధులు రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన నాయి బ్రాహ్మణ సంఘం అదనపు కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. యూఐడీఎఫ్ నిధులు రూ. 62.5 కోట్లతో జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులకు రూ. కోటికి తక్కువ కాకుండా నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలుతీసుకుంటున్నామని చెప్పారు.

ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉండాలని, అభివృద్ధి మాత్రం నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొందరు కావాలనే జగిత్యాల అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రజలుఈవిషయాన్ని గమనించాలని కోరారు. ప్రజలు వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు, కార్యక్రమాలు నిర్వహించి మన సంస్కృతి, సంప్రదాయాలను ఆదర్శంగా నిలపాలని ఎమ్మెల్యే సూచించారు. మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు వేయడం, ఇష్టారీతిన వ్యవహరించడం తగదని, ఇలాంటిచర్యలనుపూర్తిగా ఖండిస్తున్నానని తెలిపారు.

ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలగకుండా వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. 119 కోట్ల తో జగిత్యాల మెడికల్ కళాశాల పనులు వేగంగా పూర్తవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో 14కోట్లు మంజూరు కాగా ఈ ప్రభుత్వం పూర్తి నిధులు కేటాయించిందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో రూ. 9 కోట్లు చెల్లించగా, రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మరో రూ. 9 కోట్ల నిధుల మంజూరు తో మిగిలిన రోడ్లు, డ్రైనేజీ పనుల పూర్తికి అవసరమవుతాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మోరపల్లి, తాటిపల్లి, చలిగల్ శివారుల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా 2,500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

జగిత్యాలనియోజకవర్గంలోవిద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రూ. 235 కోట్లతో 400కు పైగా పడకల సామర్థ్యంతో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం ఉంటుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నాయి బ్రాహ్మణుల సెలూన్ లకు ఉచిత విద్యుత్‌తోపాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు.

ప్రజల సహకారంతో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య ,కౌన్సిలర్ వేముల శ్రీనివాస్,సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్ , టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ కౌన్సిలర్ మ్యానపురి మహేష్, రాచర్ల విజయ్ మాజీ కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి వీరబత్తినీ శ్రీనివాస్ మానాల కిషన్ ఎనగందుల శ్రవణ్ రాకేష్ తొలిప్రేమ శ్రీనివాస్ శరత్ రావు పవన్ వేణు పాలోజి సత్యం మహేష్ సంఘం సభ్యులు గంగిపెల్లి గంగవ్వ రాజేశం శంకర్ గంగరాజం రాచమల్ల శ్రీనివాస్ మర్రిపెల్లి సాగర్ రాచర్ల శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## సౌదీ అరేబియా నజ్రాన్‌లో రక్తదాన శిబిరం”మనమిచ్చే ప్రతి చుక్క రక్తం ఒక ప్రాణానికి ఆశను అందిస్తుంది... ఒక జీవితాన్ని కాపాడుతుంది.” సాట

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

96వ సౌదీ జాతీయ దినోత్సవం, ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా మానవతా స్ఫూర్తితో సేవా కార్యక్రమం

నజ్రాన్ సమాజ సేవా స్ఫూర్తిని, జాతీయ దినోత్సవ వేడుకల ఉత్సాహాన్ని కలగలిపుతూ సౌదీ సెంథమిళ్ సంగం -- నజ్రాన్ మరియు సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాట ) -- నజ్రాన్ సంయుక్తంగా, నజ్రాన్ క్లస్టర్ సెంటర్ మరియు కింగ్ ఖాలిద్ హాస్పిటల్, నజ్రాన్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.

2026 సెప్టెంబర్ 22, మంగళవారం ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడింది. 96వ సౌదీ జాతీయ దినోత్సవం మరియు ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, పండుగ వాతావరణాన్ని ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవగా మార్చింది.

18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులైన పురుషులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. భారతీయులు, సౌదీ పౌరులు అనే తేడా లేకుండా ఇరు సమాజాలకు చెందిన పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, అవసరమైన రోగుల కోసం రక్తదానం చేశారు.

కార్యక్రమం పక్కా ప్రణాళిక, సమన్వయం మరియు సమర్థవంతమైన నిర్వహణతో విజయవంతంగా కొనసాగింది. ఇందులో పాల్గొన్న అన్ని సంస్థల సమిష్టి కృషి, సేవా భావం స్పష్టంగా ప్రతిబింబించింది.

కింగ్ ఖాలిద్ హాస్పిటల్, నజ్రాన్ డైరెక్టర్ మహమ్మద్ అల్-స్వైదాన్ మాట్లాడుతూ, నజ్రాన్‌తో పాటు సౌదీ అరేబియా వ్యాప్తంగా సౌదీ



సెంథమిళ్ సంగం మరియు సాట అందిస్తున్న సామాజిక సేవలను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను మరింత బలోపేతం చేస్తాయని ప్రశంసించారు.

సాట వ్యవస్థాపకులు శ్రీ మల్లేశ్ మాట్లాడుతూ, రెండు సంస్థలు కలసి నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, స్వచ్ఛంద సేవా స్ఫూర్తిని మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

సౌదీ సెంథమిళ్ సంగం తరపున అధ్యక్షులు రాజ్ మహ్మద్, కార్యదర్శి వెంకట్, కోశాధికారి రిఫాయితీన్ పూర్తి సహకారం అందించారు.

సాట -- నజ్రాన్ తరపున అధ్యక్షులు డా. పి. భాస్కర్ రెడ్డి, పీటీ , ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు శ్రీ ప్రభాకర్ కన్నన్, రవి కళ్యాణ్ సిరుసాలతో పాటు వారి బృందం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన రక్తదాతలు, స్వచ్ఛంద సేవకులు, వైద్య సిబ్బంది, నిర్వాహకులు మరియు ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ రక్తదాన శిబిరం సంతోషకరమైన వాతావరణంలో ముగిసింది. ఐక్యత, స్నేహం, మానవత్వం మరియు సేవా భావానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం, 96వ సౌదీ జాతీయ దినోత్సవం మరియు ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలకు మరింత గొప్ప అర్థాన్ని తీసుకొచ్చింది.

“మనమిచ్చే ప్రతి చుక్క రక్తం ఒక ప్రాణానికి ఆశను అందిస్తుంది... ఒక జీవితాన్ని కాపాడుతుంది.” అనే సందేశంతో ఈ కార్యక్రమం మానవతా సేవకు చక్కటి ఉదాహరణగా నిలిచింది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం ,సెప్టెంబర్,26, 2026
www.trinetnews.com

## పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం: రేబిస్ బారినపడి రెండేళ్ల బాలుడు మృతి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

**పూర్తి వార్తా వివరాలు మరియు లోతైన విశ్లేషణ:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత హృదయ విదారకమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పల్నాడు జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఉదంతం ప్రతి ఒక్కరిని కలచివేస్తోంది. చిన్నపాటి అజాగ్రత్త ఎంత పెద్ద ప్రాణ నష్టానికి దారితీస్తుందనేదానికి ఈ ఘటనే నిదర్శనంగా నిలిచింది.

ఈ విషాదకర ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు లోతైన విశ్లేషణ క్రింది విధంగా ఉంది:

ఘటన జరిగిన ప్రాంతం: పల్నాడు జిల్లా, ఈపూరు మండలం పరిధిలోని బొగ్గరం గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది.

ప్రమాదం ఎలా జరిగింది: ఆ బాలుడు ఆడుకుంటూ ఇంటి బయట పడిపోవడంతో ముఖానికి ఒక చిన్న గాయమైంది. అయితే ఆ గాయాన్ని ఒక కుక్క నాక్కినట్లు వైద్యులు తర్వాతి విచారణలో గుర్తించారు.

తల్లిదండ్రుల నిర్లక్ష్యం (గుర్తించలేకపోవడం): ప్రమాదం జరిగిన సమయంలో ఆ చిన్నారి తల్లిదండ్రులు ఆ గాయం తీవ్రతను గానీ, అది కుక్క నాక్కిన విషయాన్ని గానీ వెంటనే గమనించలేకపోయారు. దీంతో ఎలాంటి ప్రాథమిక చికిత్స లేదా యాంటీ రేబిస్ ఇంజెక్షన్ ఇప్పించలేకపోయారు.

వ్యాధి లక్షణాలు బయటపడిన వైనం: ఈ నెల 22వ తేదీన బాలుడి ప్రవర్తనలో ఊహించని మార్పులు తలెత్తాయి. బాలుడు తీవ్రమైన భయంతో కేకలు వేయడం ప్రారంభించాడు. అంతేకాకుండా నీళ్లు తాగడానికి



భయపడటం, గొంతులో వెక్కిళ్లు రావడం వంటి రేబిస్ లక్షణాలు స్పష్టంగా కనిపించాయి.

ఆసుపత్రికి తరలింపు మరియు మృతి: పరిస్థితి విషమించడంతో వెంటనే బాలుడిని నరసరావుపేటలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు బాలుడిని పరీక్షించి అతనికి రేబిస్ సోకినట్లు నిర్ధారించారు. వైద్యులు మెరుగైన చికిత్స అందించేందుకు విశ్వప్రయత్నం చేసినప్పటికీ, వ్యాధి తీవ్రత పెరగడంతో ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు.

చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ఎంత అప్రమత్తంగా ఉండాలనేదానికి ఈ ఘటన ఒక హెచ్చరికగా నిలిచింది. ఇలాంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన అత్యంత అవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## గణపతి నవరాత్రులలో ఆకట్టుకున్న భక్తి గీతాల కార్యక్రమం: ఘనంగా విశేష పూజలు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

పూర్తి వార్తా వివరాలు మరియు లోతైన విశ్లేషణ:

బాపట్ల పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభ మధ్య జరుగుతున్నాయి. పట్టణంలోని సుప్రసిద్ధ, చారిత్రాత్మక శ్రీ క్షీర భావనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో వేడుకలు కన్నులపండువగా సాగుతున్నాయి.

ఈ ఉత్సవాలకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు విశేషాలు క్రింది విధంగా ఉన్నాయి:

నిర్వాహకులు మరియు వేడుకలు: శ్రీ సంపత్ గణపతి పరివార్ నిర్వాహకులు బాబూ నాగేశంద్ర ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించబడుతున్నాయి.

బుధవారం ప్రత్యేక అర్చనలు: ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి పూట స్వామివారికి వేదమంత్రాల నడుమ ప్రత్యేక అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

శాకాంబరి వైభవం (కూరగాయల పూజ): ఈ వేడుకల్లో భాగంగా గణపతి విగ్రహం ముందు రకరకాల కూరగాయలను అత్యంత కళాత్మకంగా ఉంచి ప్రత్యేక పూజలు జరిపించారు. ఇది చూసేవారికి ఎంతగానో ఆకట్టుకుంది.

కామధేను పూజలు: వీటితో పాటు కామధేను పూజలను కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో, నియమ నిబంధనల ప్రకారం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

స్థానిక ప్రజలు, భక్తులు ఈ గణపతి నవరాత్రి వేడుకల్లో పెద్ద ఎత్తున పాలుపంచుకుంటూ భక్తిభావంతో గడుపుతున్నారు.

## భారీ వర్షాలకు విశాఖ ఏజెన్సీలో అల్లకల్లోలం: స్తంభించిన జనజీవనం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

పూర్తి వార్తా వివరాలు మరియు లోతైన విశ్లేషణ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల కారణంగా స్థానిక ప్రజల జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైపోయింది.

ఈ వర్ష బీభత్సానికి సంబంధించిన పూర్తి వివరాలు మరియు ముఖ్యాంశాలు క్రింది విధంగా ఉన్నాయి:

రవాణా వ్యవస్థ స్థంభన: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. కొండ ప్రాంతాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.


ఉప్పొంగుతున్న గెడ్డలు, వాగులు: వర్షాల ఉధృతికి గెడ్డలు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తూ ప్రమాదకరంగా కొట్టుకుపోతున్నాయి.



కొండచరియలు విరిగిపడే ప్రమాదం: పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతుండటంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు మరియు భయాందోళనలు ఎదుర్కొంటున్నారు.

అధికారుల హెచ్చరికలు: ఈ పరిస్థితుల నేపథ్యంలో వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు గట్టిగా సూచిస్తున్నారు.

## 16 ఏళ్ల తర్వాత భారతదేశానికి పతక సాధన: అథ్లెట్ సీమ అద్భుత ప్రతిభ





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

**పూర్తి వార్తా వివరాలు మరియు విశేషాలు:**

ఆసియా క్రీడలలో భారత అథ్లెట్ సీమ అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. మహిళల 10 వేల మీటర్ల రేసింగ్ ఈవెంట్లో ఆమె కాంస్య పతకం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారు. ఈ ఘనతకు సంబంధించిన పూర్తి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:పరుగు పూర్తి చేసిన సమయం: సీమ ఈ పరుగును 32:50.05 నిమిషాల్లో విజయవంతంగా పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచారు. స్వర్ణ, రజత పతకాలు దక్కించుకున్నవారు: ఈ ఈవెంట్‌లో బహ్రెయిన్‌కు చెందిన విన్‌ఫ్రె? యువీ స్వర్ణం సాధించగా, జపాన్‌కు చెందిన నోజీమీ తనకా రజతాన్ని కైవసం చేసుకున్నారు. స్వర్ణ పతక విజేతకు అతి సమీపంలో: సీమ స్వర్ణ పతక విజేత కంటే కేవలం 10.87 సెకన్ల మాత్రమే వెనుకబడి పతకాన్ని సాధించడం విశేషం.

చారిత్రాత్మక రికార్డు: ఆసియా గేమ్స్‌లో మహిళల 10,000 మీటర్ల ఈవెంట్లో భారత్‌కు పతకం దక్కి గత 16 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## విజయవాడ మాజీ మేయర్ నివాసానికి పోలీసులు: తీవ్ర రాజకీయ దుమారం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

పూర్తి వార్తా వివరాలు మరియు లోతైన విశ్లేషణ:

విజయవాడ రాజకీయాల్లో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. విజయవాడ మాజీ మేయర్ నివాసానికి పోలీసులు భారీగా చేరుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ముఖ్యాంశాలు క్రింది విధంగా ఉన్నాయి:పోలీసుల ప్రవేశం: విజయవాడ మాజీ మేయర్ నివాసానికి పోలీసులు వెళ్లడం కలకలం రేపింది.



కేసు నమోదు మరియు నోటీసులు: నిరసనలో పాల్గొన్నందుకు బీసీ మహిళా నేత రాయన భాగ్యలక్ష్మిపై పోలీసులు కేసు నమోదు చేశారని, షాప్ కార్యాలయం వద్ద ఆందోళన కేసులో ఆమెకు నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు ప్రయత్నించినట్లు తెలిసింది.మాజీ మేయర్ దంపతుల నిలదీత: అర్ధరాత్రి లేదా రాత్రి సమయంలో పోలీసులు తమ ఇంటికి రావడాన్ని మాజీ మేయర్ దంపతులు తీవ్రంగా ప్రశ్నించారు.

?ప్రభుత్వంపై ఆగ్రహం: బీసీ మహిళా నాయకురాలిని ప్రభుత్వం కావాలనే టార్గెట్ చేసి వేధిస్తోందని వారు ఈ సందర్భంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.?ఈ పరిణామంతో స్థానిక రాజకీయాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాదనలు మరింత వేడెక్కాయి.

## ఈ నెల 30 న తెలంగాణ ఉద్యమ కారుల రౌండ్ టేబుల్ సమావేశం




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

స్థలం : సోమాజిగూడ ప్రెస్ క్లబ్,హైదరాబాద్,
సమయం : ఉదయం : 11 గంటలనుండి.

డిమాండ్లు

1) తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రతిఒక్కరికి, మరియు అమర వీరుల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఎకరం సాగుభూమిని ప్రభుత్వం ఇవ్వాలి.

2) తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి, అలాగే అమర వీరుల కుటుంబాలకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తూ, ఇట్టి స్థలంలో ఇంటిని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి.

3) తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రతిఒక్కరికి ప్రతినెల 20 వేల రూపాయల పెన్షన్ ను ప్రభుత్వం అందించాలి.

4) ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో జిల్లాల వారీగా జిల్లాకు రెండేసి పదవులు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమ కారులకు, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం కేటాయించేలా ప్రభుత్వం చట్టాన్ని చేయాలి.

అనే డిమాండ్ల పైన నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశంనకు తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య భూమిక పోసియించిన, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థి ఉద్యమ కారులు హాజరు కావలసిందిగా కోరుచున్నాము.

లంచ్ ఫాలోష్

ఆహ్వానించువారు....

కొమ్ము తిరుపతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, తెలంగాణ ఉద్యమ కారులు.

## బి.ఆర్.ఎస్ పోరాటంతో దెబ్బకు దిగివచ్చిన రేవంత్ సర్కార్. జూరాల నీటి విడుదల ముమ్మాటికి బి.ఆర్.ఎస్ విజయం.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

అవగాహనలేనిఅజ్ఞానిఎమ్మెల్యే మేఘారెడ్డి.కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఫుల్ పనులు నిల్. గట్టు యాదవ్ వాకిటి.శ్రీధర్జూరాల ప్రాజెక్టు నుండి రైతాంగానికి నీళ్లు విడుదల ముమ్మాటికి బి.ఆర్.ఎస్ విజయం అని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు.

పంటలు ఎండి రైతాంగం ఆగం అయిపోతుంటే చలించిన నిరంజన్ రెడ్డి ప్రత్యక్ష పోరాటం ప్రకటించడంతో దెబ్బకు దిగివచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ జూరాల నీటి విడుదలకు పూనుకున్నదని నిరంజన్ రెడ్డి సూచించిన విధంగా ముందే కర్ణాటక ప్రభుత్వాన్ని ఆశ్రయించి ఉంటే రైతులు నష్టపోయారు కాదని అన్నారు. అవగాహనలేని ఆజ్ఞాన్నిమేఘారెడ్డి అబద్ధాలతో రైతులను,ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఈ సందర్భంగా గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చూపిస్తున్న 299టి. ఎం. సిల కేటాయించారు అని చెప్పడం అవగాహనలేని ఆజ్ఞాన్ని మాట్లాడినట్టు ఉందని పరిపాలన అవసరాల కోసం తాత్కాలిక పత్రం అని దుయ్యబట్టారు. కృష్ణా నదిలో తెలంగాణకు క్యాచ్మెంట్ 68శాతం,ఆంధ్రాకు 38శాతం అని అన్నారు.

సాయిచరణ్ రెడ్డిపై చర్యలకు డిమాండ్. డి.ఎస్. పి బీమ్ రెడ్డి బినామిగా చలామణి అయి కోట్లు కొల్లగొట్టిన సాయిచరణ్ రెడ్డిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వాకిటి.శ్రీధర్ డిమాండ్ చేశారు. సాయిచరణ్ రెడ్డి మణికొండ ఇంటిలో ఈరోజుసోదాలు జరిగాయని ప్రభుత్వం స్పందించి నిజానిజాలు వెలికి తీయాలని అన్నారు.

ఈ సమావేశములో నందిమల్ల.అశోక్,కురుమూర్తి యాదవ్,గంధం.పరంజ్యోతి,ఎద్దుల. సాయి కుమార్,ఎం.రాజశేఖర్,పెద్దింటి.వెంకటేష్,నాగన్న యాదవ్,బొబ్బిలి.ప్రేమ్ కుమార్,నీలస్వామి,సునీల్ వాల్మీకి,చిట్యాల. రాము తదితరులు పాల్గొన్నారు.

## భైంసా పట్టణంలోని గోశాలలో ప్రతి శుక్రవారం గోమాత హారతి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

భైంసా పట్టణంలోని గోశాలలో ప్రతి శుక్రవారం ఉదయం.8 గంటలకు గోమాత హారతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గోవును హిందూ సంప్రదాయంలో లక్ష్మీ స్వరూపంగా, కోటి దేవతలకు నిలయంగా భావిస్తారని, గోసేవ చేస్తే సకల పాపాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా గోశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ భైంసా పట్టణ ప్రజలందరూ ప్రతి శుక్రవారం జరిగే గో హారతి కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని గోమాత ఆశీర్వాదం పొందాలని పిలుపునిచ్చారు.



గోశాల అభివృద్ధికి, గోవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, గోశాలలో ఉన్న గోవులకు దాతలు ముందుకొచ్చి దాణా, గ్రాసం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్విఘ్నంగా కొనసాగిస్తామని తెలిపారు.ఈ గో హారతి కార్యక్రమంలో ధనంజయ్ అశోక్, ఆకుల చరణ్, నంగి దత్తు, అల్లకొండ రాజేశ్వర్, నెరల్వార్ దత్తు, శంకర్ బచ్చువార్, శివ, చిరంజీవి నాగేష్, కాసరోల్ల ప్రవీణ్ కుమార్, గోశాల కమిటీ సభ్యులు, భక్తులు, గో ప్రేమికులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఆయకట్టుకు సాగునీటిపై సమీక్ష
## జూరాల ఆయకట్టుకు సాగునీరు.. రైతులకు భరోసా!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు సమీక్ష సమావేశం నిర్వహించారు.

జూరాల ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటి విడుదల, నీటి లభ్యత, ఆయకట్టు అవసరాలు, పంటలకు నీటి సరఫరా తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రస్తుత నీటి పరిస్థితిపై వివరాలు తీసుకుని, రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు.

అనంతరం మీడియాతో ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ..“రైతులపై నిజమైన ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంది. రైతులను కాపాడుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వంపై ఉంది. ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాం” అని స్పష్టం చేశారు.

కృష్ణా నదిలో నీటి లభ్యత, జూరాల ఆయకట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారాబందీ పద్ధతిలో సాగునీటిని అందిస్తామని తెలిపారు. వచ్చే వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

## ఆల్ఫోర్స్‌లో ఘనంగా దీన్‌దయాళ్ జయంతి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24::

భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక నాయకులు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీవిత విశేషాలు, దేశానికి ఆయన అందించిన సేవలు, ఏకాత్మమానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాల గురించి ప్రసంగించారు. ప్రజా సంక్షేమం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని వివరించారు. ఆయన నిస్వార్థ సేవ, దేశభక్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దీన్‌దయాళ్‌ఉపాధ్యాయఆశయాలు, సిద్ధాంతాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని సూచించారు. ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజ సేవకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,



ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కేశవ యూత్ ఏర్పాటు చేసిన గణేశుని నిమజ్జనోత్సవం ప్రత్యేక ప్రదర్శనతో దద్దరిల్లిన రాయికల్ పట్టణం

**కేశవ యూత్ ఏర్పాటుచేసినా గణేష్ నిమజ్జనం ప్రదర్శనలో మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్ కౌన్సిలర్ చేసిన డ్యాన్స్ ప్రజలను విశేషంగా ఆకర్షించింది**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేశవ యూత్, మాజీ కౌన్సిలర్ ఎలిగేటి అనిల్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం ఈ గణపతి ప్రత్యేకంగా అంగడి బజారులో ప్రత్యేక ప్రదర్శనతో డీజే సౌండ్లతో భారీ ఏర్పాటు చేసి హైదరాబాదు నుండి వచ్చిన నృత్యకారులు చేసిన డ్యాన్స్ లు రాయికల్ పట్టణ ప్రజలను చాలా ఆకర్షించారు

ఈ కేశవ యూత్ ఆధ్వర్యంలో చేపట్టి ప్రతి కార్యక్రమం ఎంతో ఆనందంగా ఉంటుందని




ప్రజలనుకుంటున్నారు

అదే కాకుండా చిన్న పెద్ద తేడా లేకుండా సామాన్యుడి నుండి మున్సిపల్ చైర్మన్ కట్కాశీరవీందర్ తో సహా కౌన్సిలర్లు కూడా ఎంతో ఆకర్షణీయంగా డ్యాన్సులు చేశారు




కార్యక్రమం తర్వాత గణేశుని నిమజ్జనం చేయడంతో పూర్తయింది

# తెలకపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో చినుకు పడితే చిత్తడే



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

తెలకపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో చిన్న వర్షము వచ్చిన చిత్తడి చిత్తలగా మారి బుదదమయంగా మారుతుంది. హై స్కూల్ కి మైదానం అంతా వర్షపు నీరు నిలిచి బురద మాయంగా మారడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు నడవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు ఆటలాడుకోవడానికి ఇబ్బందిగా ఉన్న మరోపక్క క్లాస్ రూములు సరిపడా లేకపోవడంతో ఒకే గదిలో రెండు క్లాస్ రూమ్ లో నడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సైకిల్ స్టాండ్ వద్ద వంట సామాగ్రిని దాచిపెట్టడానికి గదిలోనే ఆరో తరగతి క్లాస్ రూమ్ గా ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చదివించాలని ఒకపక్క ప్రచారం చేసుకుంటూ ఉంటే మరోపక్క అరకొర వసతులతోనే పాఠశాలలో చదువుకునే పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షపు నీటి నిల్వ నిలవకుండా శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న అదనపు గదులను వెంటనే పూర్తిచేసి విద్యార్థులకు అందించి ఆదుకోవాలని కోరారు.

# మాచర్ల పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ఎమ్మెల్యే జులకంటి



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

మాచర్ల పట్టణ అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్ సంస్థలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. గురువారం స్థానిక శ్రీశైలం రోడ్ లోని ఇండియన్ గ్యాస్ గూడెం ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బాలాజీ టౌన్ షిప్ వెంచర్ బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక పూజలు అనంతరం బ్రోచర్ ను ఆవిష్కరించి, సంస్థ డెవలపర్స్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, రాజబోయిన మధు, కళ్ళం రామాంజి రెడ్డి,గుండు కృష్ణమూర్తి, మందలపు రామకృష్ణ, వీరాస్వామి, మద్దిగపు పెద వెంకట్రామిరెడ్డి, వజం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ పూర్ణచందర్ ని పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

కురవి సీనియర్ జర్నలిస్ట్ పూర్ణచందర్ తండ్రి అనుగోజు కోటయ్య ఇటీవల మృతి చెందగా, శుక్రవారం అయ్యగారిపల్లి గ్రామంలోని వారి నివాసానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీమతి సత్యవతి రాథోడ్ చేరుకున్నారు,

ఈ సందర్భంగా కోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు,

అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు కోటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి ,మరియు ఐలి నరహరి గౌడ్,బొడ శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న,మాజీ ఉప సర్పంచ్ బుడగే లక్ష్మయ్య,వార్డ్ మెంబర్ బుడిగే మధు,పాల్గొన్నారు.

# భారత్ ఎన్నికల అధికారులు ఎస్ఐఆర్ అమలును నిలిపివేయాలి.



- ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలి.
- నిరసన వారోత్సవాల్లో ప్రజలు పాల్గొనాలి.
- సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ.

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

ఆలూరు:–ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అమలును తక్షణమే నిలిపివేయాలని, ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని, సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈనెల 26 నుంచి వారం రోజులు పాటు అన్ని వామపక్ష పార్టీలు కలుపుకొని నిరసన వారోత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజల ఓటు హక్కుకు సంబంధించిన అంశాల్లో పారదర్శకత, నిష్పక్షపాతత్వం అవసరమని రామకృష్ణ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ అమలుపై ప్రజల్లో ఉన్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం, ఎన్నికల అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజలు ఐక్యంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా భరోసా.

- వెల్దండ గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.
- డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి.



త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళు కట్టిస్తున్నామని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,

డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ లో భాగంగా మండల కేంద్రంలోని కదమంచి సత్యమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరు చేయిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు పిల్లి దేవేందర్, పసునోజు వాణి పురుషోత్తం,మారేపల్లి మంజుల శ్రీను,నాయకులు క్యాసరపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి ,ఎండి హమీద్ , పుట్ట యాదయ్య,తుంగ శ్రీను ,మట్ట మల్లేష్ , సాంబ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

- దేశాభివృద్ధికి దీనదయాళ్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం
- బీజేపీ పట్టణ అధ్యక్షుడు కే. దయాకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ నాయుడు

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:



గూడూరు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను గూడూరు అర్బన్ బీజేపీ అధ్యక్షుడు కే. దయాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి ముందుగా దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గూడూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు కే. దయాకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ, దీనదయాళ్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.

దీనదయాళ్ ఉపాధ్యాయ భారతీయ జనసంఘ్ అభివృద్ధికి విశేష కృషి చేశారని, ఆయన ప్రవచించిన అంత్యోదయ, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలు సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. సమాజంలోని పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు.

దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శులుబాలకృష్ణగౌడ్,ఎంరవీంద్ర,ఉపాధ్యక్షులుఐ.సురేష్‌బాబు,గుమ్మడి శ్రీనివాసులు,కోశాధికారి నిరంజన్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికాల సురేష్, సి హెచ్ మస్తాన్ ,మహిళా మోర్చా అధ్యక్షులు బాలమణి,ఎస్సీమోర్చాఅధ్యక్షులుమధుసూదన్, మహిళా నాయకులు గుంజి భవాని, ఉమ తదితరులు పాల్గొనారు.

# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి అన్ని మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలి.

– రైతులను ఆదుకోవాలి. కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి: సిపిఐ

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

ఆలూరు కర్నూలు జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలూరు మండల సమితి ఆధ్వర్యంలో ఆలూరు. మొలగవల్లి. గ్రామ సచివాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ఈ ధర్నా నీ ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే భూపేష్ సిపిఐ మండల కార్యదర్శి ఎస్ ఎస్ పాషా మాట్లాడుతూ వర్షాభావంతో పత్తి, వేరుశనగ, కంది, ఆముదం, ఉల్లి, టమోటా, సజ్జ, జొన్న తదితర పంటలు నష్టపోతున్నాయని పంటల కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

సిపిఐ ప్రధాన డిమాండ్లు

కర్నూలు జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

పంటల బీమా పరిహారం వెంటనే చెల్లించాలి

రైతుల పంట రుణాల్లో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలి

పశువులకు ఉచిత పశుగ్రాసం అందించాలి

రబీ పంటలకు ఉచిత విత్తనాలు, ఎరువులు అందించాలి

ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించి రోజువారీ కూలి రూ.700 చెల్లించాలి

ప్రజలు వలసలు వెళ్లకుండా కరువు సహాయక చర్యలు చేపట్టాలి

విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి

ప్రతి కుటుంబానికి 16. రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా అందించాలి

రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పోరాటం కొనసాగుతుంది.

కరువు మండలాలుగా ప్రకటించాలి రైతులను ఆదుకోవాలి!

పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రామాంజనేయులు సిపిఐ మండల సహాయ కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి, మహేష్,పల్లె శ్రీరాములు. సిపిఐ ఆలూరు టౌన్ సెక్రెటరీ సిద్ధి లింగ, పెద్ద ఊరుకుంద, ఆంజనయ్య,నారాయణ, రామంజి, కాకా రామాంజనేయులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రీ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

- న్యూ వెల్మల్‌లో 80 శాతం సర్వే పూర్తి.. మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:





భూముల రీ సర్వే ద్వారా ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.

శుక్రవారం సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో భూముల రీ సర్వే ప్రక్రియపై గ్రామస్తులు, రైతులతో గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రీ సర్వే పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియతో భూముల హద్దులు, హక్కులకు సంబంధించి నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. న్యూ వెల్మల్ గ్రామంలో ఇప్పటికే 80 శాతం రీ సర్వే పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని సూచించారు. రీ సర్వేకు రైతులు అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందించారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలకు రీ సర్వే ద్వారా పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సర్వే పూర్తయ్యే వరకు అధికారులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ చర్యలు చేపట్టిన కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, తహసీల్దార్ సంతోష్, సర్పంచ్ సాగర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ–షా–జ్ఞానేష్ కుమార్ త్రయం – సీఈసీ రాజీనామా చేయాలి – జి. నాగయ్య




త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:

మహబూబాబాద్ పట్టణ సిపి ఎం పార్టీ కమిటీ విస్తృత సమావేశం పట్టణ అధ్యక్షులు కామ్రేడ్ గౌని వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి. నాగయ్య హాజరై

“దేశంలో ఈరోజు ఎన్నికలు అంటేనే ఒక ఫార్స్ గా మారిపోయాయి. ఎన్నికల కమిషన్ అనేది ప్రజాస్వామ్యానికి కాపలాదారుగా ఉండాలి, కానీ నేడు అది బీజేపీకి కాపలాదారుగా మారింది.

ముఖ్యంగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీరు చూస్తుంటే, ఆయన ఒక సీఈసీ లా కాకుండా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి ఇంతకంటే పెనుముప్పు ఇంకేముంటుంది?

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా లు టార్గెట్ చేసిన ప్రతిపక్ష నాయకుల జాబితానే, జ్ఞానేష్ కుమార్ అమలు చేస్తున్నారు. ఎక్కడ ప్రతిపక్షం బలంగా ఉందో, అక్కడ ఓటర్ల తొలగింపు, ఈవీఎంల ట్యాంపరింగ్ అనుమానాలు, ఎన్నికల షెడ్యూల్ లో మార్పులు, బీజేపీకి అనుకూలంగా ప్రచారానికి అనుమతులు – ఇవన్నీ వ్యవస్థీకృతంగా జరుగుతున్నాయి. ఒకవైపు రాహుల్ గాంధీ ‘ఓట్ చోరీ‘ పై ఆధారాలతో సహా బయటపెడుతుంటే, సీఈసీ నోరు మెదపడం లేదు. ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీ వేల కోట్లు దోచుకున్నా చర్య లేదు. ప్రధాని మోడీ, అమిత్ షా లు రోజూ మత విద్వేష ప్రసంగాలు చేస్తున్నా నోటీసు కూడా ఇవ్వని దుస్థితి.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఎన్నికల కమిషన్, నేడు ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోంది. ఇది ప్రమాదకరం.

దేశ ప్రజలు ఈ కుట్రను గమనించాలి. ఎన్నికల కమిషన్ ను కాపాడుకోవడం అంటే దేశాన్ని కాపాడుకోవడమే. అందుకే కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే తొలగించాలి, లేదా ఆయనే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి.

మోడీ–షా ద్వయం దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారు. దీనికి జ్ఞానేష్ కుమార్ వత్తాసు పలుకుతున్నారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం రావాలి అని అన్నారు.“

అనంతరం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ, “ఎన్నికల కమిషన్ పై ప్రజలకు నమ్మకం పోతే, ప్రజాస్వామ్యం బతకదు. బీహార్ నుండి బెంగాల్ వరకు జరిగిన ఎన్నికల్లో ఇదే తంతు నడుస్తోంది. మోడీ ప్రభుత్వం ఓటమి భయంతో ఎన్నికల వ్యవస్థనే భ్రష్టు పట్టిస్తోంది“ అని అన్నారు.

**సీఈసీ రాజీనామా కోసం పోరాడాలని**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా లు ఎన్నికల వ్యవస్థలో జోక్యం చేసుకోవడం మానుకోవాలి. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి.

**ఓట్ల చోరీపై సమగ్ర విచారణ జరిపించాలి.** హెచ్చరించారు ఈ సమావేశంలో మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్, సమ్మెట రాజమౌళి, రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న, బానోత్ వెంకన్న, హేమా నాయక్, యమగాని వెంకన్న, మహమ్మద్ రజాక్, తోట శ్రీనివాస్, పులిగుజ్జు వెంకన్న, మందుల మహేందర్, లాలయ్య, సుధాకర్, ఉపేంద్ర, ఎర్ర శీను తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం ,సెప్టెంబర్,26, 2026

www.trinetnews.com

# డొక్కా మాణిక్యవరప్రసాద్ ని కలిసిన...

## అమరావతి పార్టీ ఉపాధ్యక్షులు, నవ్యాంధ్ర దళిత బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

ఏపీ మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ని అమరావతి పార్టీ ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు, నవ్యాంధ్ర దళిత బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డొక్కా జార్జి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

# ద్వారకాతిరుమలలో రోడ్డుపైకి మురుగునీరు.. వాహనదారుల అవస్థలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

ద్వారకాతిరుమల టీటీడీ కాంప్లెక్స్ సమీపంలోని ప్రధాన రహదారిపై మురుగు కాలువ పొంగి ప్రవహిస్తోంది. మురుగునీరు రహదారిపై నిలిచిపోవడంతో ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ రహదారిపై ఇప్పటికే చిన్న చిన్న గుంతలు ఉండగా, నీరు నిలిచిపోవడంతో అవి కనిపించడం లేదు. దీంతో ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. మురుగునీరు పోవడానికి సరైన దారి లేకపోవడమే ఇందుకు కారణమని స్థానికులు వాపోతున్నారు.వర్షానికి తోడు రోడ్డుపై మురుగు నిలవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు వెంటనే స్పందించి కాలువలను శుభ్రం చేయించి, గుంతలను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ద్వారకాతిరుమల ప్రధాన రహదారిపై పొంగి ప్రవహిస్తున్న మురుగునీరు - నీటిలోనే ప్రయాణం సాగిస్తున్న వాహనదారులు

# లాస్ట్ బెంచ్ డైరీతో విద్యార్థుల్లో విలువలపై అవగాహన కార్యక్రమం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం శ్రీ మనీషా విద్యానికేతన్ హైస్కూల్ లో 'లాస్ట్ బెంచ్ డైరీ' చిత్ర బృందం శుక్రవారము అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా నిర్మాత రూపశ్రీ, కథస్క్రీన్‌ప్లేదర్శకుడు చంద్రమౌళి, కథానాయకుడు శివరామశాస్త్రి అలియాస్ కొలిమి పకీరయ్య, పాఠశాల కరస్పాండెంట్ చైతన్య రెడ్డి విద్యార్థులతో మాట్లాడాతూ...

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మార్కులతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, సంస్కారాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని, సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని తెలిపారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ పౌరులని పేర్కొన్నారు.

'మై స్కూల్‌మై ప్రైడ్' భావన ఆధారంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యతో కూడిన విలువలను తెలియజేసే విధంగా 'లాస్ట్ బెంచ్ డైరీ' చలన చిత్రాన్ని రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా రూపొందించిన ఈ సినిమాను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆదరించాలని కోరారు.

కార్యక్రమంలో శ్రీ మనీషా విద్యానికేతన్ డైరెక్టర్ షైనీ పాఠశాల కరస్పాండెంట్ చైతన్య రెడ్డి ,ప్రధానోపాధ్యాయులు ఇమామ్ ఖాసీం,ఉపాద్యాయునియులు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఎదుగుదల





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

పుల్లల చెరువు మండల కేంద్రంలోని ఓబీసీ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త బేబీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్‌వైజర్ కె.వి. సుబ్బమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆటలు, పాటలు, కథలు, వివిధ అభ్యాస కార్యక్రమాలను నిర్వహించి వారిలోని ప్రతిభను వెలికితీశారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కె.వి. సుబ్బమ్మ మాట్లాడుతూఈ ప్రోగ్రాం 2 సెక్టార్లు జరుగుతుందని, ముందు పుల్లలచెరువు సెక్టార్ 25-9-2026నుండి28-9-2026,అలాగే1-10-2026 నుండి3-10-2026 నాయుడుపాలెం సెక్టర్ లో జరుగుతాయని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, వ్యక్తిగత అలవాట్లపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లల ఆహారం, ఆరోగ్యం, విద్య విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. చిన్నారులకు ప్రతిరోజూ సమతుల్యమైన పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.

అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులను సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా, ఆశా వర్కర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

కుక్కునూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వారి జయంతిని పురస్కరించుకొని లక్ష్మణచార్యులు మాట్లాడుతూ, అంతిమ లబ్ధిదారుడికి కూడా అన్ని పథకాలు, అభివృద్ధి ఫలాలు అందాలి అని పండిట్ జి ఎంతగానో కృషి చేశారని, ఆయన కృషికి గుర్తుగా భారత ప్రభుత్వం ఆయన జయంతిని అంత్యోదయ దివాస్ గా జరుపుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుకునూరు మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# భీమవరంలోని అన్ని ప్రభుత్వ శాఖలుండేలా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్

- భీమవరంలో జిల్లా పరిషత్ నూతన కార్యాలయం ప్రారంభం
- 30 మంది సిబ్బందితో పంచాయతీ రాజ్ కార్యాలయం ఏర్పాటు
- ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ నాగరాణి
- నేటి నుంచే ప్రారంభమైన నూతన జెడ్పీ పాలన .. కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ









**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

పశ్చిమ గోదావరి జిల్లా ప్రజల సౌలభ్యం కోసం భీమవరం హెడ్ క్వార్టర్ గా నూతన జిల్లా పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం భీమవరం పాత బస్టాండ్ వద్ద పంచాయతీ రాజ్ కార్యాలయం మొదటి అంతస్తులో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు.

**ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ**

జెడ్పీ కార్యాలయంతోపాటు జిల్లా హెడ్ క్వార్టర్ లోని అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే చోట ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లో ఉండేలా 20 నుండి 25 ఎకరాల స్థలాన్ని సేకరించేందుకు స్థానికంగా సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. భీమవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ ఏర్పాటుకు కూడా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. గతంలో జిల్లా శివారు ప్రాంతాలైన పేరుపాలెం వంటి గ్రామాల ప్రజలు ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంకు వెళ్లాలంటే ఇబ్బంది పడేవారని, ఇప్పుడు భీమవరంలో జెడ్పి ఏర్పాటు కావడం వల్ల కేవలం 30 నిమిషాల నుండి గంట వ్యవధిలోనే జెడ్పీ సేవలు అందుతాయని వివరించారు. జిల్లా కలెక్టర్ పని తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారని, జిల్లా ప్రగతికి సంబంధించిన ఏ ఫైల్ అయినా ఆలస్యం కాకుండా తక్షణమే పరిశీలించి ఆమోదం తెలిపే సమర్థురాలైన కలెక్టర్ అక్కడ ఉన్నారని ఆమె సేవలను కొనియాడారు.

ఆమె సమర్థవంతమైన నాయకత్వంలో పశ్చిమ గోదావరి జిల్లా అన్ని రంగాలలో చక్కటి అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు.

**జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ**

జిల్లాల విభజన జరిగి నాలుగున్నర ఏళ్లు గడిచినా ఇప్పటివరకు జిల్లా పరిషత్ కార్యాలయం ఏలూరులోనే ఉమ్మడిగా కొనసాగిందని, నేడు భీమవరంలో నూతన జెడ్పీ ఏర్పాటు కావడం జిల్లా అభివృద్ధికి శుభసూచకమన్నారు.

ఈ కార్యాలయానికి 30 మంది సిబ్బందిని నియమించామని, వీరంతా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజలకు అందుబాటులో ఉండేలా వెంటనే తమ నివాసాలను కుటుంబ సమేతంగా భీమవరానికి మార్చుకోవాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.

జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధిలో ఉన్న పశ్చిమగోదావరి జిల్లాను మరింతగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడుతుందన్నారు.

**డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ**

99 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఉమ్మడి జెడ్పీ ఇప్పుడు విభజన జరిగి భీమవరానికి రావడం సంతోషకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి 28 కొత్త జిల్లా పరిషత్లు అందుబాటులోకి వచ్చాయని, భీమవరంలో జెడ్పీ శాశ్వత భవన నిర్మాణానికి వీలుగా రాబోయే మూడు నెలల లోపు స్థల సేకరణ పూర్తి చేసి శంకుస్థాపన చేసేలా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

**ఉంగుటూరు ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజు మాట్లాడుతూ**

పరిపాలనా సౌలభ్యం కోసం నూతన జెడ్పీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జెడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# తక్షణమే కలెక్టర్ ఎండిన మామిడి తోటలను పరిశీలించి యుద్ధప్రాతిపదికన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి :- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావులి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

.గురువారం కరువు ప్రాంతాల పర్యటన లో భాగంగా సిపిఎం నాయకులు రామాపురం మండలం వసంత వాండ్ల పల్లి లో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు తర్వాత సిపిఎం రాష్ట్రకమిటీసభ్యులుదడాల.సుబ్బారావుమాట్లాడుతూ "చెట్లు ఎండిపోయి మోడులుగా మారాయని భూమి నీరు లేక బీటలు వారి ఎడారిగా మారిందని అయినా అధికారులు ఇంతవరకు పల్లె వైపు కన్నెత్తి కూడా చూడలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా బిడ్డలా పెంచిన చెట్లు కళ్ల ముందే చచ్చిపోతుంటే, కొంతమంది రైతులు కడుపు మండి ఆ చెట్లను నరికి హోటళ్లకు కట్టెలుగా అమ్ముకుంటున్నారు. మరికొంతమంది మాత్రం కొట్టివేయడానికి మనసు రాక, ఎండిన చెట్ల కిందే కూర్చుని కన్నీరు పెడుతున్నారు. ఇది చూసినా చలించని ప్రభుత్వం ఉండటం దారుణం."అన్నారు

**తక్షణ డిమాండ్లు:**

ఈ విషాదాన్ని చూసిన తర్వాత మేము ప్రభుత్వాన్ని



డిమాండ్ చేస్తున్నామన్నారు

తక్షణమే జిల్లా కలెక్టర్ స్వయంగా వసంతవాండ్లపల్లెలో ఎండిన 300 ఎకరాల మామిడి తోటలను పరిశీలించాలి.

యుద్ధప్రాతిపదికన నష్టాన్ని నమోదు చేసి, రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు .

1. ప్రతి ఎండిన చెట్టుకు రూ.15,000, ఎకరాకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి.
2. బాధిత రైతుల రుణాలు పూర్తిగా మాఫీ చేయాలి.



3. వసంతవాండ్లపల్లెను తీవ్ర కరువు గ్రామంగా ప్రకటించాలని పేర్కొన్నారు

కలెక్టర్ వెంటనే స్పందించకపోతే, బాధిత రైతులతో కలిసి కలెక్టరేట్ముందు ఎండిన చెట్లతో, బీటలు వారిన మట్టితో నిరసన దీక్షలి చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ పర్యటన లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు, రామచంద్ర సుధీర్ కుమార్ మాధవ రైతులు రామచంద్రారెడ్డి, శివారెడ్డి, ధర్మారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో వేలంపాట ద్వారా పలికిన రెడ్డీస్ కాలనీ వినాయకుడి లడ్డూ రూ.2.12 లక్షలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న ఎల్లారెడ్డి ఝాన్సీ (చంద్రకళ)

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో కొలువుదీరిన వినాయక స్వామి లడ్డూ ప్రసాదం రికార్డు స్థాయిలో రూ.2 లక్షల 12 వేలకు వేలం పలికింది. ఎల్లారెడ్డి ఝాన్సీ (చంద్రకళ) లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్నారు.ఈ సందర్భంగా లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న ఝాన్సీ కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అగ్రగామి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఝాన్సీ కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేశారు.అనంతరం లడ్డూ ప్రసాదాన్ని ఝాన్సీ కుటుంబ సభ్యులకు అందజేసి, బ్యాండు బాజాలు, బాణాసంచా నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. యువత డీజే సంగీతానికి ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఝాన్సీ నివాసం వరకు ఊరేగింపుగా వెళ్లారు.



ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, యువత, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..గత ఏడాది వినాయక స్వామి వారి లడ్డుప్రసాదం రూ.1.93 లక్షలకు వేలం పాట ద్వారా మద్దిరేవుల రెడ్డి శేఖర్ రెడ్డి దక్కించుకున్నట్లు కమిటి నిర్వాహకులు గుర్తు చేశారు.

ఏది ఏమైనప్పటికీ స్వామి వారి లడ్డు ప్రసాదం



ఏడాది ఏడాదికి బారి స్థాయిలో పలుకుతుండడం పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ వినాయకుడి స్వామి ఆశీస్సులతో వారు చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలనినిర్వాహకులు,స్థానికప్రజలు ఆకాక్షించారు.





# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు శుభాకాంక్షల వెల్లువ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం ఆయన కుటుంబ సమేతంగా ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో అభిమానులమధ్యకేకుకట్‌చేశారు.సందర్భంగాగోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్టోబర్ 6న చలో ఉస్మానియా ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభ ను జయప్రదం చేయండి





**-ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ సందే కార్తీక్ మాదిగ**
**-యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీ ఏర్పాటు**

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఎంఎస్ఎఫ్ కమిటీల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా, అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో
శుక్రవారం యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ ఏర్పాటు చేశారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ సందె కార్తీక్ మాదిగ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థుల హక్కులు మరియు సామాజిక న్యాయం కోసం ఎంఎస్ఎఫ్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా కొనసాగించిన పోరాటం, సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహనీయులు డా. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం కోసం మాదిగ విద్యార్థులు ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.
నూతన ఎంఎస్ఎఫ్ విద్యార్థి కమిటీ:అధ్యక్షుడిగా దర్శనం ధనుష్, ఉపాధ్యక్షుడిగా దుబ్బాక భానుప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా శనివారం గౌతమ్,
కమిటీ సభ్యుడిగా నీరటి శ్రీ వాది మాదిగ, ఉపాధ్యక్షురాలుగా కంది అనూష,సహాయ కార్యదర్శిగా ఎర్ర నవ్యశ్రీ,సంయుక్త కార్యదర్శిగా దత్తపు చైతన్య,
కమిటీ సభ్యురాలుగా బిచ్చగారి దీపిక,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, మండల ఇంఛార్జ్ చుంచు ప్రేమ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ, జీవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లు నర్సింహారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన మండల రెడ్డి సంక్షేమ సంఘం

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం వాస్తవ్యులు కొల్లు నర్సింహ రెడ్డి తండ్రి స్వర్గీయ వీరా రెడ్డి వయస్సు 45 సంవత్సరాలు 24-09-2026 రాత్రి 9:30 సమయంలో ఆసుపత్రిలో మరణించడం జరిగింది. ఆత్మకూరు(ఎం)రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని పూల మాల వేసి శ్రంద్ధంజలి ఘటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షులు బొబ్బల ఇంద్రారెడ్డి, సంఘం పెద్దలు పిఎసిఎస్ ఛైర్మెన్ యాస లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు యాస ఇంద్ర రెడ్డి,సిపిఐ మండల నాయకులు బొబ్బల లాల్ రెడ్డి,టిడిపి మండల అధ్యక్షులు బొబ్బల పద్మరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి,ఆత్మకూరు మాజీ ఎంపిటిసి యాస కవిత, సోలిపురం



అరుణ, యాస అంజమ్మ, యాస పద్మ రెడ్డి, పాశం అనంత రెడ్డి, పిన్నింటి మోహన్ రెడ్డి, మెట్టు శేఖర్ రెడ్డి, జిల్లాల మల్లా రెడ్డి, నాగం లక్మా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఏనుగు జాన్ రెడ్డి, జక్క కొండల్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగం నర్సింహ రెడ్డి, నాగం మల్లా రెడ్డి,బి అంజి రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగినది.

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆశయాలే బీజేపీ కార్యకర్తలకు మార్గదర్శకం
## పనకబండలో ఘనంగా జయంతి వేడుకలు
### - చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు, అనంతరం పండ్ల పంపిణీ





**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పనకబండ గ్రామం బీజేపీ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పనకబండ గ్రామంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి పండ్లు పంపిణీ చేశారు. అంత్యోదయ,ఏకాత్మ మానవవాద సిద్ధాంతాల రూపకర్తగా,సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా,రాజకీయ నాయకుడిగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ దేశానికి అందించిన సేవలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన ఆశయాలు ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్, మండల ఇంచార్జి గౌరు శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమం కోసం పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పనకబండ ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, నల్లపోగుల వెంకటేష్, మహేశ్వరం నికిత, బత్తిని మురళి, కలిమెర రామ నరసింహ, వల్లమాల మహేందర్, నారాయణ మల్లయ్య, నరసింహ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25 (ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన కొల్లు నర్సింహ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఎ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, బి సి సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేష్, బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నోముల యాదగిరి, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి మురళి, తవిటి



రాజు,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ మండల నాయకులు లోడి మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, నాయకులు బొబ్బలి అంజిరెడ్డి, పాశం అనంత రెడ్డి, తవిటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# అరావళి ప్రాంతంలో 10 వేల అశ్వగంధ మొక్కల పెంపకం పరిశోధనకు ఏఐఐఏ--132 ఎకో టాస్క్‌ఫోర్స్ శ్రీకారం

**భట్టి మైన్స్‌లోని టెర్రియర్స్ హెర్బల్ గార్డెన్‌లో శాస్త్రీయ పర్యవేక్షణ**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
ఆయుర్వేద వైద్య పరిశోధన, ఔషధ మొక్కల సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ, పర్యావరణ పునరుద్ధరణ లక్ష్యంగా అరావళి ప్రాంతంలో 10 వేల అశ్వగంధ మొక్కలను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు.
న్యూఢిల్లీలోని అఖిల భారత ఆయుర్వేద సంస్థ (ఏఐఐఏ), 132 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ (టెరిటోరియల్ ఆర్మీ) ఎకో రాజ్‌పుత్ సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ ఢిల్లీలోని భట్టి మైన్స్ టెర్రియర్స్ హెర్బల్ గార్డెన్‌లో 'అశ్వగంధ మొక్కల పెంపకం--పరిశోధన కార్యక్రమానికి' శ్రీకారం చుట్టారు.
ఏఐఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ (వైద్య) ప్రదీప్ కుమార్ ప్రజాపతి, 132 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ మోహన్ సింగ్ నాయకత్వంలో సెప్టెంబర్ 24న ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**మొక్కల పెరుగుదలపై నిరంతర అధ్యయనం**
ఈ సంయుక్త కార్యక్రమంలో భాగంగా శాస్త్రీయ నామం విథానియా సోమ్నిఫెరా కలిగిన 10 వేల అశ్వగంధ మొక్కలను నాటనున్నారు. వాటి పెరుగుదల, స్థానిక వాతావరణానికి అనుగుణంగా మారే తీరు తదితర అంశాలను శాస్త్రీయంగా పర్యవేక్షించి నమోదు చేస్తారు.ఆయుర్వేదం, ఔషధ




మొక్కలు, శాస్త్రీయ పరిశోధనలో ఏఐఐఏకు ఉన్న నైపుణ్యాన్ని, మొక్కల పెంపకం, జీవవైవిధ్య సంరక్షణ, పర్యావరణ పునరుద్ధరణలో ఎకో బెటాలియన్‌కుఉన్నఅనుభవంతోఅనుసంధానించను న్నారు.అరావళి ప్రాంతంలోని స్థానిక వాతావరణ, పర్యావరణ పరిస్థితుల్లో అశ్వగంధ మొక్కల పెరుగుదల, అనుకూలతపై సమాచారం సేకరిస్తారు. ఔషధ మొక్కలకు సంబంధించిన సంప్రదాయ ఆయుర్వేద పరిజ్ఞానాన్ని ఆధునిక శాస్త్రీయ పరిశోధనతో అనుసంధానించేందుకు కూడా ఈ కార్యక్రమం దోహదపడనుంది.
ప్రకృతి, సుస్థిరతతో ఆయుర్వేదానికి అనుసంధానం ఈ సందర్భంగా ఏఐఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ ప్రజాపతి మాట్లాడుతూ అశ్వగంధ ఆయుర్వేదంలో అత్యంత ముఖ్యమైన ఔషధ మొక్క అని తెలిపారు. దీనిని క్రమబద్ధంగా సాగు చేయడం, సంరక్షించడం, శాస్త్రీయంగా నమోదు చేయడంద్వారాకొత్తవిజ్ఞానాన్నిఅందించడంతోపాటు జీవవైవిధ్య పరిరక్షణకు తోడ్పడవచ్చన్నారు.
"ఔషధ మొక్కలకు సంబంధించిన సంప్రదాయ ఆయుర్వేద పరిజ్ఞానాన్ని శాస్త్రీయ పరిశోధన, పర్యావరణ పునరుద్ధరణతో ఈ కార్యక్రమం అనుసంధానిస్తోంది. ఆయుర్వేదాన్ని వైద్య చికిత్సలకే పరిమితం చేయకుండా ప్రకృతి, సుస్థిరతతో దాని సంబంధాన్ని మరింత బలోపేతం చేయాలన్న మా నిబద్ధతకు ఇటువంటి కార్యక్రమాలు నిదర్శనం" అని పేర్కొన్నారు.

**గనుల తవ్వకాలతో దెబ్బతిన్న ప్రాంతాల పునరుద్ధరణ**
భట్టి మైన్స్ ప్రాంతం ఢిల్లీలోని సదరన్ రిడ్జ్, అరావళి భూభాగంలో భాగంగా ఉండటంతో ఈ కార్యక్రమానికి పర్యావరణపరంగా ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. గనుల తవ్వకాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో 132 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ ఎకో రాజ్‌పుత్ మొక్కల పెంపకం, పర్యావరణ పునరుద్ధరణకార్యక్రమాలను నిర్వహిస్తోంది.ఏఐఐఏ ద్రవ్యగుణ విభాగాధిపతి డాక్టర్ మీనా దేవగడే, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివాని ఘిల్డియాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిధాన్ మహాజోన్, పరిశోధక విద్యార్థులు, ఎకో రాజ్‌పుత్ బెటాలియన్ అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రణాళిక, అమలు బాధ్యతలను ఎకో రాజ్‌పుత్‌కు చెందిన మేజర్ జైసింగ్ షెకావత్, ఏఐఐఏకు చెందిన మేజర్ (డాక్టర్) ఆశిష్ కుమార్ సమన్వయం చేశారు

# ప్రేమ.. చిక్కులు.. వాటి మధ్య ఎన్నో మలుపులు.. నయనతార, కవిన్ నటించిన రొమాంటిక్ డ్రామా 'హాయ్'
## సెప్టెంబర్ 25 నుంచి తమిళ జీ5లో స్ట్రీమింగ్

– నయనతార, కవిన్ ప్రధాన పాత్రధారులుగా నేటితరం ప్రేమ, ఆధునిక సంబంధాలు, సంక్లిష్టతలను ఆసక్తికరంగా ఆవిష్కరించిన చిత్రం

భారతదేశంలోని అగ్రశ్రేణి సూపర్‌స్టార్స్ నటించిన పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన తమిళ జీ5 తన విజయ పరంపరను కొనసాగిస్తోంది. 'జననాయగన్'కు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత, ఇప్పుడు నయనతార, కవిన్ నటించిన 'హాయ్' చిత్రంతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది. విభిన్నమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రం.. నేటితరం సంబంధాలను సరికొత్త కోణంలో ఆవిష్కరిస్తూ, హృదయాన్ని హత్తుకునే ప్రేమకథగా అలరించనుంది.
నయనతార, కవిన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'హాయ్' చిత్రం.. నేటితరం సంబంధాలు, ప్రేమను హృదయానికి హత్తుకునేలా, భావోద్వేగంగా ఆవిష్కరిస్తుంది. నయన్, కవిన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా.. తెరపై వారి కెమిస్ట్రీ కథకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. నయనతార.. ఆత్మవిశ్వాసం, హుందాతనం, స్వతంత్ర భావాలున్న మహిళ పాత్రలో సహజంగా ఒదిగిపోయారు. ఇక కవిన్.. నిజాయతీ, అమాయకత్వం కలగలిసిన యువకుడిగా ఆకట్టుకున్నారు. అతడి పాత్రలో కనిపించే సున్నితమైన భావోద్వేగాలు ప్రేక్షకులకు వెంటనే కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. ఇద్దరి నటన సహజత్వం ఉట్టిపడేలా, ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రలను ఆవిష్కరించాయి.
Hi Trailer Link - https://youtu.be/LVmH0rgWZb8
విష్ణు ఎడవన్ దర్శకత్వం వహించిన 'హాయ్'.. ప్రేమలో బాధ, తిరస్కరణలు ఎదురైనప్పటికీ ప్రేమ కోసం వెతకడం ఆపని ఓ యువకుడి కథను చెబుతుంది. మరోవైపు కుటుంబ సమస్యలతో సతమతమవుతూ, తనకు ఇష్టం లేని పెళ్లి నుంచి తప్పించుకోవాలని ప్రయత్నించే ఓ యువతి కథ కూడా ఇందులో ఉంటుంది. వీరిద్దరి జీవితాలు అనుకోకుండా కలిసిన తర్వాత.. ప్రేమ, అంగీకారం, తమను తాము తెలుసుకునే ప్రయాణం మొదలవుతుంది. ఈ చిత్రంలో ఇంకా ప్రముఖ నటీనటులు రాధికా శరత్‌కుమార్, దివంగత నటుడు కె. భాగ్యరాజ్, ప్రభు తదితరులు నటించారు. వీరి పాత్రలు 'హాయ్'కు మరింత బలాన్ని చేకూర్చాయి. కథలో భావోద్వేగాలను మరింతగా పండించడంలో వారి నటన కీలకంగా నిలుస్తుంది. దిగ్గజ దర్శకుడు, నటుడు, రచయిత కె. భాగ్యరాజ్ తెరపై కనిపించిన చివరి చిత్రాల్లో 'హాయ్' కూడా ఒకటి కావడం ఈ సినిమాకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఆయన నటన ఈ చిత్రానికి చిరస్మరణీయమైన గుర్తింపును అందించనుంది.
»»Hi»» Watch NOW on ZEE5 - https://zee5.onelink.me/RIQq/5imifu0j
మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రేమ, సంబంధాలను అర్థం చేసుకునే క్రమంలో నేటి




తరం ఎదుర్కొనే భయాలు, ఆశలు, భావోద్వేగాలను 'హాయ్' కథనం, సహజమైన పాత్రలతో ఆవిష్కరిస్తుంది. హృదయానికి హత్తుకునే కథనంతో తెరకెక్కిన ఈ చిత్రం.. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా, వారి మనసులకు దగ్గరయ్యే అనుభూతినిస్తుంది.
ఈ సందర్భంగా..జీ5 తమిళ్, తెలుగు, మలయాళం బిజినెస్ హెడ్ లాయిడ్ సి. జేవియర్ మాట్లాడుతూ.." ప్రేక్షకులకు అర్థవంతమైన, గుర్తుండిపోయే అనుభూతిని అందించే విభిన్న కథలను అందించటమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం. ఈ క్రమంలో మా మూవీ లైబ్రరీలో 'హాయ్' సినిమా చేరటం ఎంతో ప్రత్యేకం. నయనతార, కవిన్ వంటి ప్రతిభావంతులైన నటీనటులతో కూడిన అద్భుతమైన తారాగణం, సరికొత్త కథనం, భావోద్వేగాలు ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. నేటితరానికి సంబంధించిన సమకాలీన అంశాలతో తెరకెక్కినప్పటికీ.. 'హాయ్' కథ, కథనం, సరళత ప్రేక్షకులకు హాయిగా అనిపిస్తాయి. నిజాయతీ, హాస్యంతో ఆధునిక సంబంధాల కథను చెప్పడం.. అన్ని వయసుల ప్రేక్షకులకు సులభంగా కనెక్ట్ అయ్యేలా చేయడం ఈ సినిమా ప్రత్యేకత. తమిళ జీ5లో 'హాయ్'ను ప్రత్యేకంగా ప్రీమియర్ చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ప్రేక్షకులు ఈ సినిమాను ఒక మంచి అనుభూతిని పంచే చిత్రంగా ఆదరిస్తారని నమ్మకంగా ఉంది" అన్నారు.
నయనతార మాట్లాడుతూ "'హాయ్'లో నేను స్వతంత్ర భావాలు, ఆత్మవిశ్వాసం కలిగిన మహిళ పాత్రలో కనిపిస్తాను. తన నిర్ణయాలపై ఎంతో స్పష్టతతో, పట్టుదలతో ఉండే ఆమె.. తనలోని భయాలు, భావోద్వేగ సంఘర్షణలను కూడా మోస్తుంటుంది. బలమైన వ్యక్తిత్వంతో పాటు సున్నితమైన భావోద్వేగాలను కలిగి ఉండటం ఈ పాత్రను నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపించేలా చేసింది. తాను ప్రేమించే వారి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండే ఆమె.. ప్రతి విషయంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటుంది. మనసు విప్పి ప్రేమించడం కొన్నిసార్లు కష్టంగా అనిపించినా.. అదే సమయంలో ఎంతో అందమైన అనుభూతిని కూడా ఇస్తుందని ఆమె తెలుసుకుంటుంది. 'హాయ్' నాకు ఎంతో దగ్గరైన సినిమా. నేటి ప్రపంచంలో ప్రేమ ఎలా మారుతోంది, సంబంధాలు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయనే అంశాలను ఎంతో సహజంగా ఈ సినిమా చూపిస్తుంది. ఒకరికొకరు భిన్నంగా ఉన్నప్పటికీ.. తమలోని అభద్రతలు, భయాలను అధిగమిస్తూ, అంగీకారం, తోడు కోసం ఇద్దరు వ్యక్తులు ఎలా ఒక్కటవుతారనేది ఈ కథలో చక్కగా ఆవిష్కరించారు. సంబంధాలను కొనసాగించే క్రమంలో మనలో జరిగే అంతర్గత సంఘర్షణలతో పాటు.. కుటుంబం నుంచి ఎదురయ్యే ఒత్తిళ్లు, అంచనాలను కూడా ఈ సినిమా ఎంతో సహజంగా చూపిస్తుంది. అందుకే ఈ కథ ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. విష్ణు ఎడవన్‌తో కలిసి పనిచేయడం ఎంతో మంచి అనుభూతిని ఇచ్చింది. కథను ఎంతో సున్నితంగా, నిజాయతీగా తెరకెక్కించారు. అలాగే అద్భుతమైన నటీనటులతో కలిసి ఈ ప్రయాణంలో భాగం కావడం ఎంతో సంతోషంగా అనిపించింది. వారి నటన, సెట్స్‌లోని అనుబంధం సినిమాకు మరింత భావోద్వేగాన్ని తీసుకొచ్చాయి. ఈ పాత్రల్లో ప్రేక్షకులు తమలోని కొన్ని భావాలను చూసుకుంటారని, కథలోని ఆప్యాయత, నిజాయతీ, కథాంశంతో కనెక్ట్ అవుతారని నేను నమ్ముతున్నాను. తమిళ జీ5లో 'హాయ్'ను ప్రేక్షకులు చూసి.. ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాను" అన్నారు.
కవిన్ మాట్లాడుతూ.. "'హాయ్'లో నాకు అన్నింటికంటే బాగా నచ్చిన విషయం.. తనలోని భావోద్వేగాలను దాచుకోకుండా..తన మనసులో ఉన్నదాన్ని నిజాయతీగా వ్యక్తం చేసే ఓ యువకుడిని కథానాయకుడిగా చూపించడం. సాధారణంగా పురుషులు తమ భావోద్వేగాలను బయటకు చెప్పకుండా ఉండాలని సమాజం ఆశిస్తుంది. కానీ నా పాత్ర మాత్రం తన భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేస్తుంది. అందుకే అతని పాత్ర ఎంతో సహజంగా, ప్రేక్షకులకు సులభంగా కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ప్రేమ, ప్రేమ తిరస్కరణ, ఆత్మన్యూనత భావం, తాను సరిపోతానా లేదా అనే భయం.. ఇలా ఎన్నో భావోద్వేగాల మధ్య ప్రయాణిస్తూ, తన జీవితంలో అర్థవంతమైన ప్రేమను పొందాలనే ఆశను మాత్రం వదులుకోని యువకుడిగా ఈ పాత్ర ఉంటుంది. బంధాల్లోని సంతోషాలు, బాధలు, ఎత్తుపల్లాలను ఎంతో సహజంగా, ఆప్యాయంగా చూపించడమే ఈ కథ ప్రత్యేకత. నా పాత్ర ఎదుర్కొనే పరిస్థితులు, అతను తీసుకునే నిర్ణయాలు, తాను ప్రేమించిన అమ్మాయి మనసు గెలుచుకోవడానికి పడే కష్టాలు.. ఇవన్నీ నేటి యువతకు ఎంతో సులభంగా కనెక్ట్ అవుతాయి. దర్శకుడు విష్ణు ఎడవన్ ప్రేమ, హాస్యం, భావోద్వేగాలను చక్కగా బ్యాలెన్స్ చేస్తూ ఒక అందమైన, హృదయానికి హత్తుకునే సినిమాను తెరకెక్కించారు.
జెన్ మార్టిన్ అందించిన మెలోడీతో కూడిన సంగీతం, ఆకట్టుకునే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. ఇక 'రసగుల్లా' పాట ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచి ప్రేక్షకుల్లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. దాని ఎనర్జీ, క్యాచీ మెలోడీ అందరినీ ఆకట్టుకోవడంతో.. ఈ పాటకు ప్రేక్షకులు ఎంతో ఎంజాయ్ చేశారు. 'హాయ్'కు ఇప్పటికే లభించిన ప్రేమ, ప్రశంసలు మా అందరికీ ఎంతో ఆనందాన్ని ఇచ్చాయి. ఇప్పుడు మరింత మంది ప్రేక్షకులు తమిళ జీ55 ద్వారా ఈ ప్రత్యేకమైన కథను చూసి ఆస్వాదించబోతుండటం నాకు ఎంతో సంతోషంగా ఉంది" అన్నారు.
ప్రేక్షకులు ఈ సరికొత్త ప్రేమకథా చిత్రాన్ని సెప్టెంబర్ 25 నుంచి తమిళ జీ5లో ప్రత్యేకంగా వీక్షించవచ్చు.

## విశాఖ డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి
## ఎస్టీ టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనాతో మంత్రి లోకేష్ భేటీ

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
అహ్మదాబాద్ (గుజరాత్): డేటా సెంటర్లు (STT GDC), కమ్యూనికేషన్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీలో పేరుపొందిన ఎస్టీ టెలిమీడియా (ఎస్టీ టెలీమీడియా, సింగపూర్ ) సంస్థ వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనా (స్ట్రాటజీ అండ్ సస్టైనబిలిటీ), చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (గ్లోబల్ డేటాసెంటర్స్, ఇండియా) లలిత్ టి.కన్నాలతో రాష్ట్ర విద్య, ఐటీ , ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, డేటా సెంటర్ హబ్ గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. ఇప్పటికే గూగుల్ పనులు ప్రారంభించగా, రిలయన్స్ వంటి సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటుకు ముందుకు వచ్చాయని చెప్పారు. ఎస్టీ టెలిమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనా మాట్లాడుతూ, తమ సంస్థ ఇప్పటికే 10 ప్రధాన నగరాల్లో 400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లను నిర్వహిస్తోందని చెప్పారు. తమకు మైక్రోసాఫ్ట్, సిస్కో వంటి వెయ్యికి పైగా కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు.

## కార్తిక్ జయంతి, రాధిక జయంతి, RaysuN ప్రొడక్షన్స్ "రాయవలస" నవంబర్ 20న గ్రాండ్ గా రిలీజ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
కార్తిక్ జయంతి హీరోగా పరిచయమౌతున్న యాక్షన్ ఎంటర్టైనర్ "రాయవలస". రాధిక జయంతి దర్శకత్వం వహిస్తున్నారు. ఝంబచీ ప్రొడక్షన్స్ పై గోపీ కృష్ణ జె నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. డెబ్యూ హీరో అయినప్పటికీ కార్తిక్ జయంతి పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌తో అందరి దృష్టిని ఆకట్టుకున్నారు.తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. నవంబర్ 20న ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో కార్తిక్ త్రిశూలంతో అమ్మవారి విగ్రహం ముందు నిలబడి వుండటం పవర్ ఫుల్ గా ఉంది. ఈ చిత్రంలో శ్రీష నులు హీరోయిన్ గా నటిస్తోంది. అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్ వంటి సీనియర్ నటులతో పాటు త్రినాథ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.



ఈ చిత్రానికి అర్జున్ బాలా సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. పూర్ణ చారి, కార్తిక్ జయంతి, తరుణ్ సైదులు లిరిక్స్ అందించగా, రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ్, రోహిత్ పరిటాల, రమ్య బెహరా, సాహితి చాగంటి, సౌజన్య భగవతుల, వాగ్దేవి, అర్జున్, కార్తిక్ జయంతి వంటి ప్రముఖ గాయకులు పాటలను ఆలపించారు.
భావోద్వేగం, యాక్షన్, సంగీతం కలగలిపిన కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా"రాయవలస"ప్రేక్షకులను అలరించనుంది.
**నటీనటులు**: కార్తిక్ జయంతి, శ్రీష నులు, అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్, త్రినాథ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రాధిక జయంతి
కథ, సంభాషణలు: రాఖీ ఎ;
సంగీతం: అర్జున్ బాలా
సినిమాటోగ్రఫీ: విఆర్‌కే నాయుడు (కిట్టు);
ఎడిటింగ్: గ్యారీ బిహెచ్
ఫైట్స్: మల్లేశ్ షాలియోన్
కొరియోగ్రఫీ: రాజ్ పైడె
పీఆర్వో: తేజస్వి సజ్జా

## 'లవ్ & వార్' నుండి ఆకట్టుకుంటున్న అలియాభట్ ఫస్ట్ లుక్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
రణబీర్ కపూర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన తర్వాత సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ & వార్' చిత్రంలో అలియా భట్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో అలియా ఇంతకుముందెన్నడూ కనిపించని గ్లామరస్ లుక్‌లో మెరిసింది. 2027లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'లవ్ & వార్' ఒకటి. ఈ సినిమాలో సంజయ్ లీలా భన్సాలీ తన గత చిత్రాలకు భిన్నమైన ఆధునిక ప్రపంచాన్ని చూపించబోతున్నారు.




మేకర్స్ సోషల్ మీడియాలో అలియా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. విడుదలైన ఈ పోస్టర్‌లో అలియా స్లిట్ స్కర్ట్, ప్రత్యేకమైన హెడ్‌పీస్‌తో కుర్చీలో కూర్చుని కనిపించింది. ఆమె లుక్, స్టైలింగ్, హావభావాలు రెట్రో ఫీల్‌ను అందిస్తున్నాయి. ఈ పాత్రలో అలియా పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపించనుందని పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'లవ్ & వార్'లో రణబీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం 2027 జనవరి 21న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## యాదగిరిగుట్ట ఫ్లైఓవర్ తొలగింపునకు గ్రీన్ సిగ్నల్
## మాట ఇచ్చి నెరవేరుస్తున్న బీర్ల ఐలయ్యకు స్థానికుల కృతజ్ఞతలు

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అనాలోచితంగా నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి తొలగింపునకు గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థానిక దుకాణదారులు, నివాస ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని స్థానికులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి,శాలువాలు కప్పి తమ అభినందనలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో యాదగిరిగుట్ట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ కారణంగా దుకాణదారులు, నివాస ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు త్వరలో తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే బ్రిడ్జి తొలగింపునకు సంబంధించి అనుమతులు, చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించిందని చెప్పారు. వారం రోజుల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి కుదింపు పనులు ప్రారంభమవుతాయని ప్రజలకు హామీ ఇచ్చారు.యాదగిరిగుట్ట అభివృద్ధి, భక్తులు, స్థానిక



ప్రజలు, వ్యాపారుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి స్థానిక దుకాణదారులు, నివాస ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లైఓవర్ కుదింపు పనులు త్వరలో ప్రారంభం కానుండటంతో తమకు ఎంతో ఉపశమనం కలుగుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి రాష్ట్రస్థాయి వేడుకలకు బుచ్చయ్యకు ఆహ్వానం

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వేడుకలు నేడు (సెప్టెంబరు 26న) రవీంద్రభారతిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఉత్సవాలకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎలిమినేటి బుచ్చయ్యకు ఆహ్వానం అందింది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఐలమ్మ జయంతి వేడుకలకు ఆహ్వానం అందడం సంతోషంగా ఉందన్నారు.




## కృష్ణబిలాల శక్తివంతమైన జెట్‌లే గెలాక్సీల భవితవ్యాన్ని నిర్ణయిస్తున్నాయా?
## నక్షత్రాల పుట్టుకను అడ్డుకుంటున్న వేడి ప్లాస్మా ప్రవాహాలు

**కొత్త విధానాన్ని గుర్తించిన భారత్--అమెరికా ఖగోళ పరిశోధకులు**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
గెలాక్సీల కేంద్రాల్లో ఉండే అత్యంత భారీ కృష్ణబిలాలు, వాటి చుట్టూ విస్తరించిన భారీ వాయు నిల్వలను ప్రభావితం చేస్తూ గెలాక్సీల భవిష్యత్తును నిర్ణయిస్తున్న విధానానికి సంబంధించిన కీలక సంకేతాన్ని ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు.
కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన స్వయంప్రతిపత్తి సంస్థ రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్ఆర్ఐ), అమెరికాలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీతోపాటు పలు సంస్థలకు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనాన్ని చేపట్టారు. కృష్ణబిలాల నుంచి వెలువడే శక్తివంతమైన జెట్‌లు గెలాక్సీల చుట్టూ ఉన్న వాయువును వేడెక్కించి నక్షత్రాల పుట్టుకను అడ్డుకుంటున్నట్లు గుర్తించారు.

**గెలాక్సీ కంటే 20 రెట్లు విస్తరించిన వాయు కవచం**
గెలాక్సీ అంటే సాధారణంగా ధూళి, నక్షత్రాలతో కూడిన అందమైన సర్పిలాకార నిర్మాణం గుర్తుకొస్తుంది. అయితే గెలాక్సీ ప్రధాన డిస్క్ వెలుపల దాని పరిమాణానికి 10 నుంచి 20 రెట్ల దూరం వరకు పలుచని వాయు కవచం విస్తరించి ఉంటుంది. దీనిని లిసర్కమ్ గెలాక్టిక్ మీడియం (సీజీఎం)లిగా పిలుస్తారు. గెలాక్సీల్లో కొత్త నక్షత్రాలు ఏర్పడేందుకు అవసరమైన ఇంధనాన్ని ఈ వాయు నిల్వ అందిస్తుంది.
సీజీఎంలోని వాయువంతా చల్లబడి సమూహాలుగా ఏర్పడితే అపార సంఖ్యలో నక్షత్రాలతో అత్యంత ప్రకాశవంతమైన భారీ గెలాక్సీలు ఏర్పడాలి. అయితే వాస్తవ విశ్వంలో అలాంటి గెలాక్సీలు కనిపించడం లేదు. గెలాక్సీల కేంద్రాల్లోని సూపర్ మాసివ్ బ్లాక్ హోల్స్ విడుదల చేసే శక్తి, వాయువు చల్లబడి నక్షత్రాలుగా మారకుండా అడ్డుకుంటోందని శాస్త్రవేత్తలు దశాబ్దకాలంగా భావిస్తున్నారు. అయితే ఇది ఎలా జరుగుతుందనే అంశంపై ఇప్పటివరకు స్పష్టత లేదు.



**చిన్న కృష్ణబిలం.. భారీ ప్రభావం**
ఒక సాధారణ సూపర్ మాసివ్ కృష్ణబిలం సౌర కుటుంబం పరిమాణంలో ఉండవచ్చు. అయినప్పటికీ దాదాపు 100 బిలియన్ల నక్షత్ర వ్యవస్థలను కలిగి ఉండే గెలాక్సీతో పోలిస్తే అది చాలా చిన్నది. ఇంత చిన్న కేంద్ర ప్రాంతంలోని కృష్ణబిలం, విస్తారమైన సీజీఎంను ఎలా ప్రభావితం చేస్తుందనే విషయాన్ని పరిశోధకులు అధ్యయనం చేశారు.
కృష్ణబిలాలు తమ చుట్టూ ఉన్న వాయువు, ధూళిని ఆకర్షించడమే కాకుండా అత్యంత వేడిగా ఉండే ప్లాస్మాను శక్తివంతమైన జెట్‌ల రూపంలో బయటకు విడుదల చేస్తాయి. విద్యుత్ ఆవేశం కలిగిన కణాలతో కూడిన ఈ ప్లాస్మా జెట్‌లు సీజీఎంలోని వాయువుపై చూపే ప్రభావాన్ని భారత్, అమెరికా శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది.

**వాయువుకు శక్తినిస్తున్న జెట్‌ల ఢీ**
కృష్ణబిలం నుంచి వెలువడిన జెట్ తొలిసారిగా సీజీఎంలోని వాయువును ఢీకొన్నప్పుడు బలమైన కుదుపు ఏర్పడుతుందని పరిశోధకులు గుర్తించారు. ఈ ఢీ కారణంగా వాయువు శక్తిని పొంది ప్రకాశిస్తుంది. ఇలా వేడెక్కిన వాయువు గెలాక్సీలో కొత్త నక్షత్రాలు ఏర్పడకుండా అడ్డుకుంటుంది.
ఎలక్ట్రాన్లు చేరడం లేదా తొలగిపోవడం వల్ల అయనీకరణం చెందిన వాయువు ప్రత్యేకమైన కాంతిని విడుదల చేస్తుంది. పరిశోధకులు సీజీఎంలో ఈ కాంతి సంకేతాల కోసం అన్వేషించారు. గెలాక్సీ చుట్టూ అన్ని దిశల నుంచి సేకరించిన సమాచారాన్ని సగటున పరిశీలించినప్పుడు ఎలాంటి స్పష్టమైన సంకేతం కనిపించలేదు. అయితే కృష్ణబిలం జెట్ ప్రయాణించే దిశలో పరిశీలించగా బలమైన సంకేతం నమోదైంది.
"జెట్ అన్ని దిశల్లోని వాయువును సమానంగా ప్రభావితం చేయకుండా, అది ప్రయాణించే మార్గంలోని వాయువును మాత్రమే ప్రకాశింపజేస్తున్నట్లు గుర్తించాం" అని ఆర్ఆర్ఐ ఖగోళశాస్త్ర, ఖగోళ భౌతికశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, పరిశోధనా పత్రం ప్రధాన రచయిత్రి నమ్రతా రాయ్ తెలిపారు. ఈ అధ్యయన ఫలితాలు 'ది ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి.

**రెండు ప్రాంతాల్లో బలమైన సంకేతాలు**
జెట్ తొలిసారి సీజీఎంను తాకే గెలాక్సీ నక్షత్ర డిస్క్ అంచు వద్ద, అలాగే వేగం తగ్గిన జెట్ సీజీఎం బయటి సరిహద్దులోని వాయువును ఢీకొనే ప్రాంతంలో బలమైన సంకేతాలు కనిపించాయి. గట్టి వస్తువును బలంగా కొట్టినప్పుడు ఎదురయ్యే కుదుపు మాదిరిగా అక్కడ శక్తి విడుదలవుతోందని పరిశోధకులు వివరించారు.
సాధారణంగా చల్లని వాయువు సమూహాలుగా మారి నక్షత్రాల పుట్టుకకు కారణమవుతుంది. అయితే కృష్ణబిలం నుంచి వెలువడే జెట్ తన మార్గంలోని వాయువును వేడెక్కించి, అస్థిరపరుస్తుంది. ఫలితంగా వాయువు సమూహంగా మారకపోవడంతో నక్షత్రాల నిర్మాణం తగ్గిపోతుంది. ఈ విధంగా గెలాక్సీ కేంద్రంలోని కృష్ణబిలం దానిని నిశ్శబ్దమైన, క్రియాశీలత తక్కువ గెలాక్సీగా మార్చగలదని పరిశోధకులు తెలిపారు.
"కృష్ణబిలాలు తాము ఉన్న చిన్న కేంద్ర ప్రాంతాన్ని దాటి, అత్యంత దూరంలోని గెలాక్సీ పరిణామాన్ని కూడా ప్రభావితం చేయగలవనేది ఈ పరిశోధనలోని విస్తృతమైన అర్థం" అని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్, పరిశోధన సహ రచయిత్రి సంచయాతా బోర్తాకూర్ పేర్కొన్నారు.

## దేశ రక్షణలో బీఎస్ఎఫ్ దే అగ్రభాగం
## నక్సలైట్లు, దేశ వ్యతిరేకశక్తుల పీచమణచడంతో కీలక పాత్ర




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
దేశ రక్షణలో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) అగ్రభాగాన నిలుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. నక్సలైట్లు, దేశ వ్యతిరేక శక్తుల పీచమణచడంలో బీఎస్ఎఫ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. బీఎస్ఎఫ్ సిబ్బంది రక్షణ కవచంలా నిలవడంవల్లే మల్కాన్‌గిరి ప్రాంతం శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందనక్నారు. శుక్రవారం చెన్నైలోని బీఎస్ఎఫ్ సెక్టార్ హెడ్‌క్వార్టర్స్ లో నూతనంగా నిర్మించిన పరిపాలనా, నివాస సౌకర్యాల భవనాలను ప్రారంభించారు. రూ.11.07 కోట్లతో నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ (గూఎ దీశ్రీశీఎ)ను, రూ. 4.74 కోట్ల వ్యయంతో నిర్మించిన గెటిజెట్ ఆఫీసనర్స్ భవనాన్ని. రూ.9.86 కోట్ల వ్యయంతో నిర్మించిన సిబ్బంది బ్యారక్‌ను, రూ.5.30 కోట్ల వ్యయంతో నిర్మించిన సబార్డినేట్ అధికారుల భవనాన్ని ప్రారంభించారు. బీఎస్ఎఫ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఎస్ఎఫ్ అదనపు డైరెక్టర్ జనరల్ (గూణ+), సెవాంగ్ నాంగ్యాల్, ప్రత్యేక డైరెక్టర్ జనరల్(జూఔణ) ఇంజనీర్ వివేక్ నంద్ వివేక్, చీఫ్ ఇంజనీర్ (దక్షిణ ప్రాంతం), జూఔణ, చెన్నై ఎ. శ్రీనివాస రావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఫ్రంటియర్ హెడ్‌క్వార్టర్స్,(ఒడిశా) సి.హెచ్. సేతురామ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, సెక్టర్ హెడ్‌క్వార్టర్స్, ( చెన్నై) విజయ్ సిన్హా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (జూఔణ చెన్నై) జి.ఎస్. రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జవాన్లను ఉద్దేశంచి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ,
చెన్నైలోని దీూఖీ హెడ్ క్వార్టర్స్ లో పరిపాలనా భవనం, అధికారులు నివాసాలు, కింది స్థాయి అధికారుల నివాసాలు, వీర జవాన్ల కోసం నిర్మించిన నూతన నివాస సముదాయాలను ప్రారంభించిడం సంతోషంగా ఉందన్నారు. 2014లో బీఎస్ఎఫ్ చెన్నై--మల్కాన్‌గిరి సెక్టర్ ఏర్పడినప్పటి నుంచి నక్సలైట్లు, దేశ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా మన రక్షణ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగంగా పనిచేస్తోంది. ఈ సెక్టర్ సిబ్బంది చూపిస్తున్న ధైర్యం, అప్రమత్తత మరియు అంకితభావం దీూఖీ నినాదమైన "జీవితాంతం కర్తవ్యం" అనే మాటలకు నిజమైన అర్థాన్ని చూపిస్తున్నాయి. ఈ రోజు మల్కాన్‌గిరి శాంతి, అభివృద్ధికి కొత్త యుగంలోకి అడుగుపెట్టింది. మౌలిక సదుపాయాల రంగంలో కూడా అక్కడ నిరంతర అభివృద్ధి జరుగుతోంది. ఇది మీలాంటి వీర జవాన్లు ఒక అభేద్యమైన రక్షణ గోడలా నిలబడి దేశాన్ని కాపాడటం వల్లే సాధ్యమైంది.

దేశానికి రక్షణ కల్పించడంలో బీఎస్ఎఫ్ అగ్రభాగాన నిలిచింది. దేశ సరిహద్దులను రాత్రింబవళ్లు కాపాడేందుకు దీూఖీ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. దేశాన్ని కాపాడే మన జవాన్లు కూడా సురక్షితంగా ఉండేందుకు వారికి అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పం. ఈరోజు ప్రారంభించిన ఈ ఆధునిక బ్యారక్ కేవలం ఒక భవనం మాత్రమే కాదు. ప్రతికూల పరిస్థితుల్లో, మైనస్ ఉష్ణోగ్రతల్లో, ఎన్నో సవాళ్ల మధ్య కూడా దేశ సరిహద్దులను కాపాడుతున్న వీర సిబ్బంది, జవాన్ల పట్ల మన గౌరవానికి ఇది ఒక ప్రతీక. ఈ కొత్త ప్రాంగణంలో జవాన్లకు విశ్రాంతి, పరిశుభ్రత, రోజువారీ అవసరాలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించాం. డ్యూటీ పూర్తయిన తర్వాత మన జవాన్లకు మానసికంగా, శారీరకంగా విశ్రాంతి తీసుకుని మళ్లీ ఉత్సాహంగా, అంకితభావంతో మరియు ఉన్నతమైన మనోధైర్యంతో విధులు నిర్వహించేలా మంచి వాతావరణాన్ని కల్పించడం మన లక్ష్యం.
దక్షిణ భారతదేశంలో విధులు నిర్వహిస్తున్న దీూఖీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పిల్లలు, భవిష్యత్తులో చెన్నై సెక్టర్ ద్వారా వివిధ సంక్షేమ సౌకర్యాలు, పరిపాలనా సహాయం, వైద్య సేవలు మరియు విద్యా సౌకర్యాలను పొందగలరు. అందరం కలిసి బలమైన, సురక్షితమైన అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## యూసీఈ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ..
## హ్యాకథాన్ విజేతలకు బహుమతులు.. కొత్త ఎలివేటర్ ప్రారంభం..

**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25 :**
ఉస్మానియా యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ఇంజినీరింగ్‌లో విద్యా, పరిశోధన, ఆవిష్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఉపకులపతి సీనియర్ ప్రొఫెసర్ కుమార్ తెలిపారు. కళాశాల అభివృద్ధి కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలపైదృష్టి సారించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూసీఈలో నిర్వహించిన ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026లో 384 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెండు దశల్లో జరిగిన పోటీల్లో విద్యార్థులు ప్రభుత్వ శాఖలు, సంస్థలు ప్రతిపాదించిన సమస్యలకు వినూత్న పరిష్కారాలను రూపొందించి ప్రదర్శించారు. సెప్టెంబర్ 24న జరిగిన కార్యక్రమంలో విజేతలకు వీసీ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయంగా రూ.8 వేలు, తృతీయంగా రూ.5 వేలు అందించడంతో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. విశ్వవిద్యాలయంలో డిజిటల్ పరివర్తన, స్మార్ట్ గవర్నెన్స్ కు ప్రాధాన్యం




ఇస్తున్నట్లు వీసీ తెలిపారు. ఫేస్ రికగ్నిషన్ ఆధారిత ఆటోమేషన్,విద్యార్థులహాజరు వ్యవస్థ, ఓయూఐఎంఎస్ ను మరింత బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ తో పాటు జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానం సాధించేందుకు బోధన, పరిశోధన, ప్లేస్‌మెంట్లు, కన్సల్టెన్సీపై దృష్టి పెట్టాలని సూచించారు. సిఏఎస్ ఇంటర్వ్యూలు అక్టోబర్‌లో నిర్వహించే అవకాశం ఉందని, త్వరలో నియామకప్రక్రియప్రారంభమవుతుందనివెల్లడించారు . విద్యార్థుల వసతి సౌకర్యాల మెరుగుదలకు కొత్త హాస్టల్ బ్లాకుల నిర్మాణానికి అక్టోబర్‌లో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. యూసీఈలో కొత్త ఎలివేటర్ ను ప్రారంభించారు. ప్రీ-పీహెచ్‌డీ ఫలితాలు పరిశోధన రంగంలో ప్రోత్సాహకరమైన




పరిణామమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్, వైస్-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు, ప్రొఫెసర్ పి. నవీన్ కుమార్ లను సన్మానించారు. సీనియర్ ప్రొఫెసర్ జి. యేసురత్నం తరఫున ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సన్మానం స్వీకరించారు. కార్యక్రమంలో యూసీఈ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్, వైస్-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు, డాక్టర్ టి. నాగవేణి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యా, పరిశోధన, ఆవిష్కరణలు, మౌలిక వసతుల రంగాల్లో కళాశాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వీసీ తెలిపారు.

త్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం ,సెప్టెంబర్,26, 2026
www.trinetnews.com

# తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్ వద్దకు చేరుకున్న బడా గణనాథుడు
# కొనసాగుతున్న ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర

**డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షిస్తున్నపోలీసులు**



**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
లక్షలాది మంది భక్తుల మధ్య ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర వైభవంగా కొనసాగుతోంది. ఖైరతాబాద్ మహాగణపతి ఎక్కడా ఆగకుండా ముందుకు సాగుతున్నారు. భవనాల నుంచి భక్తులు పూలు చల్లుతూ సందడి చేస్తున్నారు. శోభాయాత్ర సాగే మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టారు.రాజ్‌దూత్ భవన్, టెలిఫోన్ భవన్, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద సెక్రటేరియట్ పైగా ముందుకు సాగి ట్యాంక్ బండ్ మీదికి బడా గణేశుడు చేరుకోనున్నారు. క్రేన్ నెంబర్ 4 దగ్గరే నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. మధ్యాహ్నం 2 గంటలకల్లా నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# చిన్నారి హర్షితకు స్కూటీ అందజేత
# నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్




**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25: హాలియా:**
శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా లక్కీ కూపన్‌లో గెలుపొందిన చిన్నారి హర్షితకు స్కూటీని కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు.
శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా లక్కీ కూపన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చిన్నారి హర్షిత విజేతగా నిలవడంతో ఆమెకు స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు హర్షితను అభినందించారు.
కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ కమిటీ సభ్యులు బచ్చు సతీష్, పొట్టుముత్తు వెంకటేష్ గుప్తా, పోలిశెట్టి మహేష్, నోముల మహేష్, కర్నాటి గురునాథం, ఉప్పల శ్రీనివాస్, పగిడిమర్రి వెంకటేష్, నోముల నరేష్, పొట్టుముత్తు మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# 'లవ్ ౘ వార్' నుండి ఆకట్టుకుంటున్న అలియాభట్ ఫస్ట్ లుక్

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
రణబీర్ కపూర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన తర్వాత సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ ౘ వార్' చిత్రంలో అలియా భట్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో అలియా ఇంతకుముందెన్నడూ కనిపించని గ్లామరస్ లుక్‌లో మెరిసింది. 2027లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'లవ్ ౘ వార్' ఒకటి. ఈ సినిమాలో సంజయ్ లీలా భన్సాలీ తన గత చిత్రాలకు భిన్నమైన ఆధునిక ప్రపంచాన్ని చూపించబోతున్నారు.
మేకర్స్ సోషల్ మీడియాలో అలియా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. విడుదలైన ఈ పోస్టర్‌లో అలియా స్లిట్ స్కర్ట్, ప్రత్యేకమైన హెడ్‌పీస్‌తో కుర్చీలో కూర్చుని కనిపించింది. ఆమె లుక్, స్టైలింగ్, హావభావాలు రెట్రో ఫీల్‌ను అందిస్తున్నాయి. ఈ పాత్రలో అలియా పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపించనుందని పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.
సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'లవ్ &




వార్'లో రణబీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం 2027 జనవరి 21న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# ఏరియల్ వ్యూను పరిశీలిస్తున్న హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి
# మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
హైదరాబాద్ నగరంలో గణేష్ నిమజ్జనం ఏరియల్ వ్యూను పరిశీలిస్తున్న హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, డీజీపీ సివి ఆనంద్, సిపి సజ్జనార్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా



# తార్నాకలో శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు..
# ప్రధాని మోదీ ప్రజాసేవా స్ఫూర్తితో 'తార్నాక సేవా-25..





**తార్నాక, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25 :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా స్ఫూర్తితో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇంటలెక్చువల్ సెల్ కన్వీనర్ శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో తార్నాకలో 'తార్నాక సేవా-25' కార్యక్రమం కొనసాగుతోంది. ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలను చేపడుతూ శ్రీరామ్ స్థానికంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 8వ సేవా కార్యక్రమంగా చిన్నారులు, విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, విద్యా సామగ్రిని అందించి వారి చదువుకు శ్రీరామ్ ప్రోత్సాహం కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే ప్రధాన ఆధారమని, ఆర్థిక పరిస్థితులు చదువుకు ఆటంకంగా మారకూడదనే ఉద్దేశంతో విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి తార్నాకతో పాటు దేశానికి గర్వకారణంగా నిలవాలని శ్రీరామ్ ఆకాంక్షించారు. అనంతరం 'తార్నాక సేవా-25' లో భాగంగా 9వ, 10వ సేవా కార్యక్రమాలుగా ఉచిత ఆరోగ్య, కంటి వైద్య శిబిరాలను నిర్వహించనున్నారు. శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న శిబిరాల్లో స్థానికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహిస్తారు. అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందించే ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, అవసరమైన వారికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం తన సేవా కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని, వృద్ధులకు మెరుగైన కంటి చూపు అందాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య, కంటి పరీక్షల కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని తార్నాక ప్రజలకు నిరంతరం సేవలు అందించాలనే సంకల్పంతో 'తార్నాక సేవా-25' ను రూపొందించినట్లు శ్రీరామ్ తెలిపారు. మొత్తం 25 సేవా కార్యక్రమాలను నిర్వహించే లక్ష్యంతో ఇప్పటికే పలు కార్యక్రమాలను పూర్తి చేశామని, మిగిలిన కార్యక్రమాలను కూడా దశలవారీగా కొనసాగిస్తామని చెప్పారు. విద్యార్థులకు విద్యా సహాయం, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం ద్వారా సామాజిక బాధ్యతను నిర్వర్తించేందుకు కృషి చేస్తున్నట్లు శ్రీరామ్ పేర్కొన్నారు. తార్నాక ప్రజలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, ఉచిత ఆరోగ్య, కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# 23 రోజుల్లో 6 వేల మీటర్లకు పైబడిన 20 పర్వత శిఖరాల అధిరోహణ
# చరిత్ర సృష్టించిన నిమాస్ పర్వతారోహక బృందం

**యాత్రను అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
లద్దాఖ్‌లో ఇప్పటివరకు ఎవరూ అధిరోహించని, ఆరు వేల మీటర్లకు పైగా ఎత్తున్న 20 పర్వత శిఖరాలను కేవలం 23 రోజుల్లో అధిరోహించి చరిత్ర సృష్టించిన 'ఫస్ట్ అసెంట్ మౌంటెనీరింగ్ ఎక్స్‌పెడిషన్' బృందానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఘన స్వాగతం పలికారు.
లద్దాఖ్ పర్వత శ్రేణిలోని చామ్సర్--లుంగ్సర్, గ్యామా నాలా, చోకులా ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎవరూ అధిరోహించని 20 శిఖరాలను ఒకే యాత్రలో అధిరోహించడం ఇదే తొలిసారి. దిరాంగ్‌లోనినేషనల్ఇన్‌స్టిట్యూట్ఆఫ్‌మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ (నిమాస్)కు చెందిన 20 మంది నైపుణ్యం కలిగిన పర్వతారోహకులు ఈ సాహసయాత్రలో పాల్గొన్నారు. కల్నల్ రణవీర్ సింగ్ జమ్వాల్ బృందానికి నాయకత్వం




వహించారు. పర్వతారోహకుల ధైర్యం ప్రశంసనీయంయాత్రా బృందంతో మాట్లాడిన రాజ్‌నాథ్ సింగ్, ఈ చారిత్రక విజయాన్ని సాధించడంలో పర్వతారోహకులు ప్రదర్శించిన ధైర్యం, సంకల్పం, పట్టుదలను ప్రశంసించారు. భారత పర్వతారోహణ ప్రతిభకు, సాహస క్రీడల్లో దేశ నాయకత్వానికి ఈ యాత్ర నిదర్శనమని పేర్కొన్నారు. ఈ బృంద సభ్యులు యువతకు స్ఫూర్తిదాయకులని ఆయన అభివర్ణించారు. వారి విజయం పర్వతారోహణ రంగంలో నూతన ప్రమాణాలను నెలకొల్పిందన్నారు. దేశవ్యాప్తంగా యువ పర్వతారోహకులు సాహస యాత్రలు, అన్వేషణలవైపు అడుగులు వేసేందుకు ఈ ఘనత ప్రోత్సాహాన్నిస్తుందని చెప్పారు.
ప్రపంచ పర్వతారోహణ పటంలో భారత్‌కు ప్రత్యేక స్థానంఈ యాత్రలో అసాధారణ ప్రణాళిక, సాంకేతిక నైపుణ్యం, శారీరక దృఢత్వం, సమష్టి కృషి స్పష్టంగా కనిపించాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో పర్వతారోహణ చేయగల భారత్ సామర్థ్యాన్ని ఈ యాత్ర ప్రపంచానికి చాటిందని పేర్కొంది.
సరిహద్దుల్లో సాహసం, అన్వేషణ స్ఫూర్తిని ప్రోత్సహించడంతోపాటు భవిష్యత్తు తరాల పర్వతారోహకులకు ప్రేరణ కల్పించాలనే ఉద్దేశంతో ఈ యాత్రను నిర్వహించారు.
న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్--2లో జరిగిన స్వాగత కార్యక్రమంలో రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్‌తోపాటు రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వ్యాపారుల సంక్షేమం, డిజిటల్ సాధికారతపై జాతీయ బోర్డు సమీక్ష
# జీఎస్టీ సమస్యలు, రుణ సదుపాయాలు, ఎగుమతుల ప్రోత్సాహంపై చర్చ

**వ్యాపారుల సంక్షేమం, డిజిటల్ సాధికారతపై జాతీయ బోర్డు సమీక్ష**
**జీఎస్టీ సమస్యలు, రుణ సదుపాయాలు, ఎగుమతుల ప్రోత్సాహంపై చర్చ**
**హైదరాబాద్, జైపూర్‌లలో డిజిదుకాణ్‌తో 19 వేమంది రిటైలర్ల అనుసంధానం**




**న్యూఢిల్లీ, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25**
వ్యాపారుల సంక్షేమం, వ్యాపార నిర్వహణ సౌలభ్యం, డిజిటల్ సాధికారత, ఆర్థిక వనరుల లభ్యత, కేంద్ర--రాష్ట్ర సమన్వయం, ఎగుమతుల ప్రోత్సాహంతదితర అంశాలపై జాతీయ వ్యాపారుల సంక్షేమ బోర్డు (ఎన్‌టీడబ్ల్యూబీ) సమీక్షించింది. బోర్డు 11వ సమావేశాన్ని న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో హైబ్రిడ్ విధానంలో నిర్వహించారు.
జీఎస్టీ, ఎంఎస్‌ఎంఈలు, వ్యాపారుల ఫిర్యాదుల పరిష్కారం, డిజిటల్ వేదికలు, రిటైలర్లు, తయారీదారులు, ఎగుమతిదారులు, సేవల రంగ ప్రతినిధులకు సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేయడంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

**జీఎస్టీ విధానాల సరళీకరణకు ప్రతిపాదనలు**
జీఎస్టీ హేతుబద్ధీకరణ, రీఫండ్‌లలో ఆలస్యం, సుదీర్ఘ ఆడిట్ ప్రక్రియ, క్షమాభిక్ష పథకాలు, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) లోపాలు, పెండింగ్ అప్పీళ్ల పరిష్కారం తదితర అంశాలను సభ్యులు ప్రస్తావించారు.
వ్యాపారులకుసంబంధించిన ప్రతినిధులను ఎంఎస్‌ఎంఈ సౌకర్య కమిటీల్లో చేర్చాలని సూచించారు. రుణ దరఖాస్తులను 30 రోజుల్లో పరిష్కరించేలా కేంద్రీకృత రుణ పోర్టల్‌ను ఏర్పాటు చేయడం, సిబిల్ స్కోర్ విధానంలో సంస్కరణలు తీసుకురావడం, వ్యాపారుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయడంపై చర్చించారు.

**వ్యాపారులకు రుణ చెల్లింపుల్లో వెసులుబాటు**
ప్రభుత్వ కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం, సాంకేతిక కారణాలతో విధించే జరిమానాలనుంచి రక్షణ కల్పించడం, వ్యాపారాలు మందగించే కాలంలో రుణ వాయిదాల చెల్లింపులకు వెసులుబాటు ఇవ్వడం వంటి సంక్షేమ చర్యలను సభ్యులు ప్రతిపాదించారు.
డిజిటల్ సాధికారతలో భాగంగా ఓఎన్‌డీసీ, డిజిదుకాణ్ సేవలను జిల్లా స్థాయికి విస్తరించడం, నీతిఆయోగ్‌ఆధ్వర్యంలోమహిళా పారిశ్రామికవేత్తల సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయడం, ఫిర్యాదుల పరిష్కారానికి పోష్ సెల్స్, సైబర్ మోసాల పరిష్కార వ్యవస్థలను బలోపేతం చేయడంపై చర్చ జరిగింది.
ఎగుమతుల్లో వ్యాపారులు, ఎంఎస్‌ఎంఈల భాగస్వామ్యంఎగుమతి అవకాశాలపై వ్యాపారులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల్లో అవగాహన పెంచాలని బోర్డు సూచించింది. ఎగుమతులకు అవసరమైన సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేసి, భారత్‌ను అంతర్జాతీయంగా పోటీతత్వం కలిగిన వాణిజ్య దేశంగా తీర్చిదిద్దాలని పేర్కొంది.
రంగాలవారీ సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి నిర్మాణాత్మక విధాన సిఫార్సులు అందించేందుకు ప్రత్యేక కమిటీలు, కార్యబృందాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని సభ్యులు ప్రస్తావించారు.

**40 వేల నిబంధనల సరళీకరణ**
జాతీయ వ్యాపారుల సంక్షేమ బోర్డు చైర్మన్ సునీల్ జె. సింఘీ సమావేశానికి అధ్యక్షత వహించారు. వ్యాపారుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంస్కరణలను ఆయన వివరించారు. జన్ విశ్వాస్ చట్టం ద్వారా 40 వేల నిబంధనలను హేతుబద్ధీకరించినట్లు తెలిపారు.
మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, తమిళనాడులో రాష్ట్ర వ్యాపారుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేశారని చెప్పారు. గోవా, తెలంగాణ నుంచి కూడా బోర్డుల ఏర్పాటుకు లిఖితపూర్వక ధ్రువీకరణలు అందినట్లు వెల్లడించారు. జిల్లా సహాయ కేంద్రాల ఏర్పాటు పురోగతిని సమీక్షించారు.
కేంద్ర--రాష్ట్ర సమన్వయాన్ని బలోపేతం చేసేందుకు వరుసగా 100 వర్చువల్ సమావేశాలు విజయవంతంగా నిర్వహించినట్లు సింఘీ తెలిపారు. స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో జూన్ 29న భామాషా జయంతిని 'రాష్ట్రీయ వ్యాపారి దివస్'గా నిర్వహించడం, డెహ్రాడూన్, ఇండోర్‌లో వ్యాపారి సంవాద్, చండీగఢ్, ఇండోర్‌లో తిరంగా యాత్ర కార్యక్రమాలను ప్రస్తావించారు.

**డిజిదుకాణ్‌తో కిరాణా దుకాణాల డిజిటలీకరణ**
తదుపరి తరం జీఎస్టీ 2.0 సంస్కరణలు, ఓఎన్‌డీసీ అనుసంధానం, డిజిదుకాణ్ విస్తరణపై కూడా సమావేశంలో చర్చించారు. ఓఎన్‌డీసీ చేపట్టిన బీ2బీ కొనుగోళ్లు, కిరాణా దుకాణాల డిజిటలీకరణ కార్యక్రమమైన డిజిదుకాణ్ ద్వారా ఒకే ఆర్డరింగ్ వేదికపై సరుకులను కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్, జైపూర్‌లలో 19 వేలకుపైగా రిటైలర్లు ఈ వేదికను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

**2027 నుంచి వినియోగదారుల రక్షణ సవరణలు**
సమావేశ ప్రారంభంలో పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) డైరెక్టర్ యువరాజ్ రవీంద్ర పాటిల్ సభ్యులకు స్వాగతం పలికారు. బోర్డు కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, డీపీఐఐటీ నిర్వహించే వీడియో సమావేశాలపై మరింత ప్రచారం కల్పించాలని కోరారు.
జీవన సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో రూపొందిస్తున్న వినియోగదారుల రక్షణ (సవరణ) బిల్లు--2026ను 2027 జనవరి 1 నుంచి అమల్లోకి తీసుకురావాలని ప్రతిపాదించినట్లు సమావేశంలో వెల్లడించారు. భారత్--బ్రిటన్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ), ఎగుమతుల ప్రోత్సాహంపైనా చర్చించారు.
వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో భాగంగా వ్యాపారులు, వారి ఉద్యోగుల సంక్షేమం, సాధికారత కోసం విధానపరమైన సహకారం, డిజిటల్ సాధికారత, సామాజిక భద్రత, కేంద్ర--రాష్ట్ర సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశం నిర్ణయించింది.

# తెలంగాణలో జనసేన పోరాటానికి మరో ముందడుగు
# బాధితుల గొంతుకగా జనసేన చేసిన పోరాటం ఫలించింది

**-జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
తెలంగాణలో 22-A నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ చట్టబద్ధమైన అనుమతులు కలిగిన ఓపెన్ ప్లాట్లు, ఇళ్లు, తదితర ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాన్ని జనసేన స్వాగతిస్తోందని పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ స్పష్టం చేశారు. 22-ా బాధితుల సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంలో, ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకురావడంలో జనసేన చేసిన పోరాటాన్ని ప్రత్యేకంగా గుర్తించాల్సిన అవసరం ఉందని, 22-ఏ సమస్యపై ఇందిరాపార్క్ వద్ద 22-ఏ బాధితులతో కలిసి, జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు వేలాదిమందితో నిరసన దీక్ష నిర్వహించి, ప్రైవేట్ ఆస్తులను అన్యాయంగా నిషేధిత జాబితాలో చేర్చడం, రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం, ఆస్తిహక్కులు స్తంభించిపోవడం వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని అన్నారు. జనసేన లేవనెత్తిన ప్రశ్నలకు, 22-ఏ బాధితుల ఆవేదనకు ప్రభుత్వం ఇప్పుడు స్పందించే దిశగా అడుగులు వేస్తుండటం జనసేన చేపట్టిన ప్రజా ఉద్యమానికి లభించిన ప్రాధాన్యతకు నిదర్శనమని,
హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, డీటీసీపీ ఇతర సంబంధిత సంస్థల నుంచి చట్టబద్ధమైన అనుమతులు పొందినప్పటికీ 22-ా కారణంగా రిజిస్ట్రేషన్ నిలిచిపోయిన ఆస్తులకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బాధిత కుటుంబాలకు ఉపశమనం కలిగించే అవకాశం ఉందని శంకర్ గౌడ్ వెల్లడించారు. అయితే ఇక్కడితో సమస్య పరిష్కారం అయినట్లు కాదని, 22-ాలో ఉన్న ప్రతి నిజమైన భూ యజమానికి న్యాయం జరిగే వరకు సమస్య పూర్తిగా పరిష్కారమైనట్లు జనసేన భావించదని అన్నారు. 22-ా సమస్యపై జనసేన మొదటి నుంచీ స్పష్టమైన వైఖరితో ఉందని, ప్రజల ఆస్తులను రికార్డుల తప్పిదాలు, శాఖల మధ్య సమన్వయ లోపాలు, పాత భూ రికార్డులు, డిజిటల్ రికార్డుల మధ్య వ్యత్యాసాల కారణంగా నిరవధికంగా స్తంభింపజేయడం సరికాదని పేర్కొన్నారు. తప్పుగా 22-ాలో చేర్చిన ప్రైవేట్ పట్టా భూములు, వారసత్వ ఆస్తులు, పాత రికార్డుల్లో చట్టబద్ధంగా ఉన్న భూములు, రికార్డు తప్పిదాల వల్ల నిషేధిత జాబితాలో చేరిన ఆస్తులు, రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డుల మధ్య వ్యత్యాసాల వల్ల నిలిచిపోయిన ఆస్తులు వంటి కేసులకు కూడా స్పష్టమైన, సరళమైన, కాలపరిమితితో కూడిన పరిష్కార విధానం అవసరమని, 22-ా సమస్యను జనసేన రాజకీయ అంశంగా మాత్రమే చూడటం లేదని, ఇది వేలాది కుటుంబాల ఆస్తి హక్కులు, జీవితకాల పొదుపులు, పిల్లల విద్య, వైద్యం, వివాహాలు, వ్యాపార అవసరాలతో ముడిపడి ఉన్న ప్రజా సమస్య." ప్రజల సమస్యను ప్రభుత్వం గుర్తించి పరిష్కారం వైపు అడుగులు వేయడం స్వాగతించదగిన పరిణామమని అన్నారు. ఈ మార్పు వెనుక 22-ా బాధితుల ఆవేదనతో పాటు, జనసేన నిరంతర ప్రజా పోరాటం, నిరసనలు, ప్రభుత్వంపై తీసుకొచ్చిన ప్రజాస్వామ్య ఒత్తిడి కూడా ఉందని పునరుద్ఘాటించారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం అమలులో ఎక్కడైనా ఆలస్యం జరిగినా, నిజమైన భూ యజమానులకు న్యాయం జరగకపోయినా బాధితుల పక్షాన నిలబడి తదుపరి కార్యాచరణను కొనసాగిస్తామని శంకర్ గౌడ్ అన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



## ఆకట్టుకున్న 'ఎరుక' నాటిక ప్రదర్శన






రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ 25: ప్రముఖ రచయిత మాడభూషి దివాకరబాబు రచించిన 'ఎరుక' నాటిక రవీంద్రభారతిలో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సామాజిక స్పృహను, మానవీయ విలువలను ప్రతిబింబించేలా రూపొందిన ఈ నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ఈ నాటికలో ఆచార్య కోట్ల హనుమంతరావు ప్రధాన పాత్రలో నటించి తన అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కుమారి కోట్ల సన్నిధి ఎలుక పాత్రలో లీనమై, పాత్రకు జీవం పోస్తూ.. అద్భుతమైన నటనను ప్రదర్శించారు. ఆమె హావభావాలు, సంభాషణల పలుకుబడి, పాత్రలోని భావోద్వేగాలను ఆవిష్కరించిన తీరు ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. కార్యక్రమానికి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, ప్రముఖ దర్శకుడు రేలంగి నర్సింగరావు, ఆచార్య అలేఖ్య, డీసీఎన్ మూర్తి తదితర ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 'ఎరుక' నాటికలోని సామాజిక అంశాలను, రచయిత మాడభూషి దివాకరబాబు రచనా ప్రతిభను ప్రశంసించారు. సమాజంలో మారుతున్న విలువలు, మానవ సంబంధాలు, వ్యక్తి బాధ్యతలను నాటిక ద్వారా చక్కగా ఆవిష్కరించారని పేర్కొన్నారు.

సాహిత్యం, నాటకరంగం, సమాజం మధ్య ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పేలా 'ఎరుక' ప్రదర్శన సాగింది. నాటిక ముగిసిన అనంతరం ప్రేక్షకులు కళాకారులకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా కుమారి కోట్ల సన్నిధి ఎలుక పాత్రలో చూపిన ప్రతిభకు విశేష స్పందన లభించింది.

## ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సేవలు చిరస్మరణీయం
## 'కళావైభవం' పేరిట ఘనంగా ఆరో వర్ధంతి కార్యక్రమం




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆరో వర్ధంతిని పురస్కరించుకొని రామ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం 'కళావైభవం' పేరిట సంగీత విభావరి నిర్వహించారు. చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయ గానసభ కళా వెంకట దీక్షితులు వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో గాయనీగాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన మధుర గీతాలను ఆలపించి సంగీతాభిమానులను అలరించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతీయ సినీ సంగీత ప్రపంచంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అనేక భాషల్లో వేలాది పాటలు ఆలపించి కోట్లాది మంది హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన గాత్రమాధుర్యం, వినయం, కళాకారుల పట్ల చూపిన ఆదరణ భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.

కార్యక్రమానికి న్యూమిస్మాటిస్ట్, సుమధుర గాయకుడు, బహుముఖ కళాకారుడు శ్రీ రామ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'కేఎస్ చిత్ర--కళానందనం మ్యూజిక్ అవార్డు--2025' గ్రహీత, గాయని డాక్టర్ ప్రేమతి భారతి నాగరాజు ప్రత్యేక గాయనిగా పాల్గొని పాటలను ఆలపించారు.

వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, కళాబ్రహ్మ శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ శ్రీనాథ్‌రావు, శ్రీ విద్యానాథ్ తదితరులు ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. కళాకారులు, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఎస్పీ బాలసుబ్రహ్మణ్యానికి ఘనంగా నివాళులర్పించారు.

## అలరించిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
ఇందిరా ఈవెంట్స్ ఆధ్వర్యంలో తెలుగు, హిందీ సినీ గీతాలతో నిర్వహించిన సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగాఅలరించింది. బుధవారంసాయంత్రం చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయ గానసభ లలిత కళావేదికపై ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ప్రముఖ గాయకులు మాస్టర్ బాలరాజ్‌కుమార్, వెంకట విశ్వనాథ్‌తోపాటు పలువురు గాయనీగాయకులు కరావోకే సంగీతానికి అనుగుణంగా పాత, కొత్త తెలుగు--హిందీ సినీ గీతాలను మధురంగా ఆలపించారు. గాయకుల గాత్రమాధుర్యం, సంగీత ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పలువురు గీతాలకు సంగీతాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సంగీతం మానసిక ప్రశాంతతను అందించడంతోపాటు ప్రజల మధ్య అనుబంధాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. వర్ధమాన




గాయనీగాయకులకు వేదిక కల్పించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు అంతర్జాతీయ రికార్డులు నెలకొల్పిన బాపట్ల వాస్తవ్యులు
## గొట్టె కళ్యాణ రావు, అంజమ్మ గార్ల పుత్రుడు గొట్టె శ్రీనివాస్

**బాపట్ల, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబరు 25:**
12 గంటలపాటు అప్రతిహతంగా 100కి పైగా పాటలుపాడి రెండు అంతర్జాతీయ రికార్డుల బుక్స్ రోలింగ్ స్టోన్స్ బుక్ ఆఫ్ గ్లోబల్ రికార్డ్స్ మరియు సూపర్ నోవా బుక్ ఆఫ్ యూనివర్సల్ రికార్డ్స్ లలో నమోదు.వృత్తిరీత్యా లెక్చరర్ గా పనిచేస్తూ తనకు ఎంతో ఇష్టమైన సంగీతం సాధన చేస్తూ, తనకంటూఒకప్రత్యేకతసాధించాలని నిర్విరామంగా 100కు పైగా అక్కినేని నాగేశ్వరరావు, నాగార్జున, నాగచైతన్య నటించిన చిత్రాల నుండి ఎన్నుకొని పాడి రికార్డు సృష్టించి "రోలింగ్ స్టోన్స్ బుక్ ఆఫ్ గ్లోబల్ రికార్డ్స్" మరియు "సూపర్ నోవా బుక్ ఆఫ్ యూనివర్సల్ రికార్డ్స్" సంస్థల అధినేత సింప్సన్ వరిగంజి మరియు సంస్థ ఆంధ్ర ప్రదేశ్ కో ఆర్డినేటర్ కింగ్, సూపర్ నోవా సంస్థ డైరెక్టర్లు శ్రీమతి అర్చన కుడిగంటి మరియు శ్రీమతి శ్రీలక్ష్మి కప్పగంతుల చేతులమీదుగా రికార్డుల సర్టిఫికెట్లు అందుకున్నారు.

గౌరవ అతిథి తెలుగు, తమిళ చిత్రాల హీరో




మరియు తెలంగాణ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కిరణ్ చేతులమీదుగా రోలింగ్ స్టోన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్ఞాపికను సంగీత దర్శకులు, నంది అవార్డు గ్రహీత సంతోష్ చేతుల మీదుగా సూపర్ నోవా బుక్ ఆఫ్ యూనివర్సల్ రికార్డ్స్ షీల్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమం శ్రీశ్రీ మ్యూజిక్ ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించడం జరిగింది.

## గణపతి లడ్డు కైవసం చేసుకున్న మేడి స్వామి మౌర్య



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలపెట్టిన గణనాధుని దగ్గర వేలం పాటలో లడ్డు కైవసం చేసుకున్న గ్రామ యువకుడు మేడి స్వామి మౌర్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని వర్షాలు పడుతూ పంటలు మంచిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని గణనాధుని ప్రసాదం స్వీకరించారు.

## చిన్నక్రాంతి కాలనీలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం..



**మేడిపల్లి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
చెంగిచర్ల డివిజన్ చిన్నక్రాంతి కాలనీలో ప్రతిష్టించిన గణనాథుని నిమజ్జనోత్సవం అత్యంత శోభాస్కరంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఉదయం నుంచే మండపం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కాలనీవాసులంతా కలిసి స్వామివారికి దివ్య హారతులు అర్పించి జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ జయజయధ్వానాలు చేశారు. లడ్డు వేలం పాటలో ఒక లక్ష ముప్పై వేలకు శ్రీదర్ యాదవ్ దంపతులు లడ్డూను కైవసం చేసుకోగా, కలశంను ముప్పై ఐదు వేల రూపాయలకు ఉమేష్ దంపతులు వేలం పాటలో దక్కించుకున్నారు..కోలాహలంగా సాగిన లడ్డూ, కలశం వేలం పాటల్లో కాలనీవాసులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారి ప్రసాదమైన లడ్డూను దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని శ్రీధర్ యాదవ్ దంపతులు ఆనందం వ్యక్తం చేయగా, కలశాన్ని వేలంలో దక్కించుకున్న ఉమేష్ దంపతులను కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు మాట్లాడుతూ... "ప్రతి ఏటా మన కాలనీలో



వినాయక చవితి వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. అనంతరం విద్యుత్ దీపాలు, రంగురంగుల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై వినాయకుడిని అధిష్ఠింపజేసి, దారిపొడవునా బాణసంచా కాల్చుతూ కాలనీ వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. శోభాయాత్రలో యువకులు, మహిళలు, పిల్లలు చేసిన నృత్యాలు, భజనలు, తప్పుటడుగుల డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా చెరువు వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కాలనీ సమృద్ధిగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని భక్తిపారవశ్యంతో నిమజ్జనం చేశారు. భక్తులందరికీ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.









Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136